


https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 13-02- 2025 సంపుటి: 15 , సంచిక: 315, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### వివరాలివ్వని వారికి

# మళ్లీ కులగణన

**మిగిలిపోయిన 3.1% కుటుంబాల కోసం**
**ఈ నెల 16 నుంచి 28 వరకు ఇంటింటి సర్వే**

- వచ్చేనెల అసెంబ్లీ ప్రత్యేక భేటీలో బీసీ బిల్లు
- సీఎం వద్ద సమీక్షలో ప్రభుత్వం నిర్ణయం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం: భట్టి



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజాకలం ప్రతినిధి):** సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వే విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇదివరకు నిర్వహించిన సర్వేలో మిగిలిపోయిన 3.1 శాతం కుటుంబాల కోసం మరోమారు సర్వే చేపట్టాలని నిర్ణయించింది. ఈ నెల 16 నుంచి 28 వరకు ఈ సర్వేను చేపట్టనుంది. సర్వే పూర్తయిన తర్వాత బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందనుంది. దీనికి ముందు క్యాబినెట్ ఆమోదం కూడా తీసుకోనుంది. ఈ బిల్లు ఆమోదం కోసం మార్చి మొదటి వారంలో శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనుంది. అసెంబ్లీలో బిల్లు ఆమోదం తర్వాత బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇదే బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించి, పార్లమెంటులో ప్రవేశపెట్టేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి విజ్ఞప్తి చేయనుంది.

తరువాయి 2వ పేజీలో...

### ఉచితాలు ఇస్తే.. ప్రజలు పనిచేయడానికి

# ఇష్టపడరు

**ఎన్నికల్లో ఉచితాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



- ఏ పనీ చేయకుండానే రేషన్, డబ్బులు.. దీంతో పని చేయడానికి ఇష్టపడట్లేదు
- మహారాష్ట్రలో ఎన్నికలముందు పథకాలతో రైతులకు కూలీలు దొరకడంలేదు
- నిరాశ్రయులను ప్రధాన స్రవంతిలోకి తేవాలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: దేశవ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలు పోటీలు పడి ప్రకటిస్తున్న 'ఉచిత' పథకాలపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎన్నికలకు ముందు అలా ఉచితాలను పంపిణీ చేసే పద్ధతి సరైంది కాదని.. ఉచిత పథకాల మూలంగా ప్రజలు పనిచేయడం మానేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఉచితాలు ఇవ్వడం ద్వారా మనం పరాన్నజీవుల వర్గాన్ని సృష్టిస్తున్నామా? అని ప్రశ్నించింది. ఢిల్లీలో ఇల్లులేని వారికి ఆశ్రయం కల్పించాలంటూ సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై విచారణ సందర్భంగా.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మాసిహాతో కూడిన ధర్మాసనం పలు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఎన్నికలకు ముందు మహారాష్ట్రవంటి రాష్ట్రాల్లో లాడ్లీ బెహన్ వంటి పథకాలను ప్రవేశపెట్టడంతో ప్రజలు ఉచితాలపైనే ఆధారపడుతున్నారని, పనిచేయడానికి ఇష్టపడడం లేదని.. పనిచేయకుండా ఉచిత రేషన్ పొందుతున్నారని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా.. "పని ఉన్నప్పుడు చేయకూడదని ఎవరనుకుంటారు? చాలా మంది గ్రామాల నుంచి

తరువాయి 2వ పేజీలో...

### జే.ఈ.ఈ. మెయిన్స్ ఫలితాల్లో

# రెజోనెన్స్ విజయ పరంపర

హనుమకొండ ఫిబ్రవరి 11 ప్రజాకలం ప్రతినిధి

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జె మెయిన్ 2025 సెషన్-1 ఫలితాల్లో వరంగల్ రెజోనెన్స్కి చెందిన 8 మంది విద్యార్థులు 99 కంటె ఎక్కువ పర్సంటైల్,54 మంది విద్యార్థులు 95 పర్సంటైల్ పైన 118 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కి పైగా స్కోర్ సాధించి ఎప్పటిలాగే రెజోనెన్స్ సత్తా చాటారు.యం.చరణ్ తేజ 99.89 పర్సంటైల్ తో పాటు ఫిజిక్స్ సబ్జెక్టులో 100 పర్సంటైల్ సాధించాడు.బి.వెంకట్,జశ్వంత్ 99.66 పర్సంటైల్వి.శశాంక్ 99.48 వి ఫణి హర్షిత్ 99.26 వి.రాజశేఖర్ 99.25 పర్సంటైల్ సాధించారు.వీరే కాకుండా చాలా మంది రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక యన్.ఐ.టి. లలో సీటు సాధించడానికి కావల్సిన పర్సంటైల్ సాధించారని రెజోనెన్స్ వరంగల్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా అత్యుత్తమ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను రెజోనెన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు.చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ ఘన విజయం వెనుక తమ విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం తమ ఫ్యాకల్టీ బోదనా సామర్థ్యం విద్యార్థుల పట్ల శ్రద్ద దాగి ఉన్నాయని అభిప్రాయపడ్డారు.అత్యధిక



పర్సంటైల్ సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ రెజోనెన్స్ యాజమాన్యం ఫ్యాకల్టీ అహర్నిశలు తమ వెంటే ఉండి తమకోసం శ్రమించి తాము విజయం సాధించేలా ప్రోత్సహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెజోనెన్స్ వరంగల్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి,డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,సి.ఎ.ఒ.లెక్కల రమ్య రెడ్డి,అకడమిక్ డీన్ బి.ఎస్.గోపాల రావు కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.





### బార్లను తలపిస్తున్న

# బెల్ట్ షాపులు

- పల్లెలతో పాటు పట్టణంలో కూడా బెల్ట్‌షాపుల హవా
- రాత్రింబవళ్లు మత్తులో తూగుతున్న జనాలు
- ఇష్టారీతిన మద్యం విక్రయాలు.. పట్టించుకోని అధికారులు

జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 11 (ప్రజాకలం ప్రతినిధి) : పల్లెలు పట్టణాల్లో బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది. దీంతో జనాలు రాత్రింబవళ్లు మత్తులో తూగుతున్నరు. జగిత్యాల జిల్లాలోని గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. అధికారుల కళ్లుగప్పి బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీదుల పాలవుతున్నాయి. అధికారిక వైన్ షాప్ కు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎంఆర్పీ ధరకు అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు క్వార్టర్ పై 30/-రూ. లు, హాఫ్ పై 60/- రూ. లు ఫుల్ పై కనీసం 120/- రూ. లు బీర్ పై 50/-రూ.లు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు వెలవటంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు కేవలం

తరువాయి 2వ పేజీలో...



# వివరాలివ్వని వారికి మళ్లీ కులగణన

మొదటి పేజీ తరువాయి...

కేంద్రంలోని ఇతర రాజకీయ పార్టీలు, రాష్ట్ర అసెంబ్లీలోని పార్టీల మద్దతును కూడగట్టనుంది. బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్న దృఢ నిశ్చయంతో ఉన్నామని, మార్చి మొదటి వారంలో ఇంటింటి సర్వే వివరాలను సంపూర్ణంగా ప్రకటిస్తామని తెలిపింది. బుధవారం ఉదయం స్థానిక సంస్థల ఎన్నికలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసుకోవడం, పార్లమెంటుకు బిల్లును పంపడం వంటి పలు అంశాలపై చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడినందున ఆయా చోట్ల బీసీలకు ఏవైనా రిజర్వేషన్లు పెరిగాయా? అని అధికారులను అడిగారు. అయితే హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు మునిసిపాలిటీల్లో విలీనం కావడంతో బీసీలకు కేటాయించిన పంచాయతీల సంఖ్య పెరగలేదని వారు బదులిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్లు ఎలా ఇవ్వగలిగారని సీఎం ప్రశ్నించగా.. ఉమ్మడి రాష్ట్రంలో చివరి స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే నాటికి రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలు అమల్లో లేవని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం ఉన్నతాధికారులందరినీ బయటకు పంపి.. సీఎం, మంత్రులు, సలహాదారులు మాత్రమే సుమారు రెండున్నర గంటలపాటు చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**మిగిలిపోయిన వారి కోసమే సర్వే..**

ఇంటింటి సర్వేలో మిగిలిపోయిన 3.1 శాతం కుటుంబాల కోసమే మరోసారి సర్వే చేయనున్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ప్రకటించారు. కులగణనలో వివరాలు ఇచ్చేందుకుగాను వారికి మూడు రకాల మార్గాలను సూచిస్తున్నామని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వద్ద గానీ, ఆన్‌లైన్‌లోగానీ, టోల్ ఫ్రీ నంబర్ ద్వారా గానీ వివరాలను నమోదు చేసుకోవచ్చునని అన్నారు. సీఎం సమీక్ష అనంతరం వివరాలను మంత్రి పొన్నంతో కలిసి డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. "రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ఇంటింటి సర్వే 2024 నవంబరు 6న ప్రారంభమై డిసెంబరు 25న ముగిసింది. హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 1,15,71,457 కుటుంబాలకుగాను 1,12,15, 134 కుటుంబాల (96.9%)ను సర్వే చేయడం జరిగింది. ఇంకా 3.1 శాతం (3,56,323) కుటుంబాలను సర్వే చేయలేదు. ఈ 3.1 శాతం కుటుంబాల కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వేను చేపడుతున్నాం" అని భట్టివిక్రమార్క వివరించారు. ఇప్పటికే ఈ సర్వేపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో లెక్కలతో సహా వివరించారని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు, రాష్ట్రంలోని కొన్ని బీసీ సంఘాలు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చాయన్నారు. ప్రభుత్వం ఈ సర్వేను చాలా శాస్త్రీయంగా, సహేతుకంగా చేసిందని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా లెక్కలు తీసి, శాసనసభలో పెట్టామన్నారు. 3.1 శాతం గృహాల సర్వే జరగకపోవడానికి కారణాలను కూడా వివరించామన్నారు. "కొంత మంది తమ వివరాలు ఇవ్వడానికి ఉద్దేశపూర్వకంగా ముందుకు రాలేదు. కొందరు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లారు. ఇలాంటి కారణాల వల్ల 3.1 శాతం కుటుంబాలు మిగిలిపోయాయి. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటివారు సర్వేకు సహకరించలేదు. అయినా.. అలాంటివారి కోసం మరోసారి అవకాశం ఇవ్వొచ్చు కదా! అని శాసనసభలో అడిగారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం.. ఆ మిగిలిన 3.1% కుటుంబాలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. కేసీఆర్, కేటీఆర్ సహా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. మీరు జనాభా లెక్కల్లోకి వచ్చేటట్లు చూసుకొని జనజీవన స్రవంతిలోకి వస్తే మంచిదని చెబుతున్నాం. తప్పిపోయినవారు తిరిగి నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని భట్టివిక్రమార్క అన్నారు.

**కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై రేపు పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ నేతలకు అవగాహన కోసం శుక్రవారం గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం ఈ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆఫీస్ బేరర్లు, ముఖ్యనాయకులు పాల్గొననున్నారు.

**అందరూ మద్దతు తెలపాలి..**

బీసీల చిరకాల వాంఛ అయిన 42 శాతం రిజర్వేషన్లను కల్పించడమే తమ ముందున్న లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఓబీసీలకు మేలు జరగకూడదని కుట్ర చేసేవారికి కూడా స్పష్టంగా చెబుతున్నామని, రాజకీయాలను పక్కన పెట్టి మద్దతు తెలపాలని కోరారు. మే?ధావులు, రాజకీయ నేతలు, ప్రగతిశీల భావాలు కలిగిన వారందరూ కలిసి రావాలని, సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. 56 శాతం ఉన్న ఓబీసీల కోరిక బలమైనదని, వారికీ న్యాయం చేయడానికి అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో తాము తప్పకుండా విజయం సాధిస్తామన్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా 50 శాతానికి పైగా ఉన్న ప్రజల ఆలోచనల్ని మన్నించాల్సిందేనన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాల్సిందిగా దేశంలోని రాజకీయ నేతలను కలిసి కోరతామని చెప్పారు. మార్చి మొదటి వారంలో కులగణనకు సంబంధించి సంపూర్ణ సమాచారాన్ని ప్రకటిస్తామని తెలిపారు. కొంత మంది నాయకులు రీసర్వే చేయాలని కోరుతున్న విషయాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురాగా.. దేశమంతా కులగణన జరగాలని తాము కోరుకుంటున్నామన్నారు.కానీ, దేశమంతా చేయాల్సి వస్తుందేమోనని భయపడేవాళ్లే రీసర్వే కోరుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సర్వేలో పాల్గొననివారు ఇది తప్పుడు సర్వే అంటున్నారని విమర్శించారు. బీసీలకు న్యాయం చేయాలని కోరుకుంటే... సర్వేలో పాల్గొననివాళ్లు ఇప్పటికైనా పాల్గొనాలని సూచించారు.

**మార్చి మొదటి వారంలో శాసనసభ భేటీ**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను మార్చి మొదటి వారంలో అమలు చేయాలన్న దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ లెక్కలను మొదట క్యాబినెట్‌లో ఆమోదించి, శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదింపజేస్తామన్నారు. దీని కోసం మార్చి మొదటి వారంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. బీసీలు, ఓబీసీలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బలహీనవర్గాల వారి కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. బిల్లును అసెంబ్లీలో ఆమోదించడమే కాకుండా.. కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. పార్లమెంటులో కూడా బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో తమ పార్లమెంటు సభ్యుల సహాయ సహకారాలతో ఒక ప్రతినిధి బృందంగా ప్రధానిని కలుస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇతర పెద్దలను, పార్లమెంటులోని అన్ని రాజకీయ పార్టీల నేతలను కలుస్తామని, వారందరి మద్దతు కూడగడుతామని చెప్పారు. పార్లమెంటులో కూడా ఈ బిల్లును పాస్ చేయించుకుని, పూర్తి చట్టబద్ధత కల్పించేలా ప్రక్రియను మొదలు పెడుతున్నామని వివరించారు.

## ఉచితాలు ఇస్తే.. ప్రజలు పనిచేయడానికి

# ఇష్టపడరు

మొదటి పేజీ తరువాయి...

పట్టణాలకు వస్తున్నది సరైన పని దొరక్కపోవడం వల్లనే కదా?" అని ప్రశాంత్ భూషణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తిప్పికొట్టారు. "మీకు ఒక కోణం మాత్రమే తెలిసినట్లున్నది. నేను వ్యవసాయ కుటుంబం నుంచే వచ్చాను. మహారాష్ట్రలో ఎన్నికలకు ముందు ఉచితాలను ప్రకటించడం వల్ల రైతులకు కూలీలు దొరకడం లేదు. ప్రతి ఒక్కరికీ ఇంటి వద్ద ఉచితంగా రేషన్ లభిస్తుంటే వారు పనికి ఎందుకు వస్తారు?" అని ప్రశ్నించారు. ఏదేమైనా ఈ అంశంపై తాము చర్చలోకి వెళ్లాలని భావించట్లేదని పేర్కొన్నారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సహా అందరూ అంటారని పేర్కొన్న ధర్మాసనం.. అదే సమయంలో (ఉచితాలకు, పని కల్పించడానికి మధ్య) సమతౌల్యం పాటించాల్సిన అవసరం లేదా అని అభిప్రాయపడింది. ఢిల్లీలో ప్రస్తుత షెల్టర్లలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని ప్రశాంత్ భూషణ్ చేసిన వ్యాఖ్యలకు.. "రోడ్డుపై పడుకోవ డం, నివాసయోగ్యం కాని షెల్టర్ హోమ్‌లో ఉండడం.. ఈ రెండింటిలో ఏది మెరుగు?" అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు.

**సమాచారాన్ని సేకరిస్తున్నాం..**

పట్టణాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించేందుకు కేంద్రం 'పట్టణ పేదరిక నిర్మూలన' పథకాన్ని ఖరారు చేస్తోందని అటార్నీ జనరల్ ధర్మాసనానికి వెల్లడించారు. అది ఎప్పటిలోగా పూర్తవుతుందని న్యాయమూర్తులు ప్రశ్నించగా.. రాష్ట్రాల నుంచి సమాచారం సేకరిస్తున్నామని, దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన చెప్పారు. కాగా.. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయుల సంఖ్య పెరగడానికి మూలకారణాలపై ఎవరూ దృష్టిసారించకపోవడం దురదృష్టకరమని విచారణ సందర్భంగా ఒక పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ధనికులను మాత్రమే పట్టించుకుంటోందని, పేదలను విస్మరిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికి జస్టిస్ గవాయ్... కోర్టులో రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దని, అనవసర ఆరోపణలు చేయొద్దని సూచించారు. కోర్టు గదులను రాజకీయ పోరుకు వేదిక కానివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. "ప్రభుత్వం ధనికులను మాత్రమే పట్టించుకుంటోందని మీరెలా చెప్పగలరు?" అని సదరు పిటిషనర్‌ను నిలదీశారు.

**ఆ లెక్కలు సరైనవేనా?**

అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం 2024 డిసెంబరు 4 నాటికి దేశవ్యాప్తంగా కేంద్రపాలిత ప్రాంతాలు, రాష్ట్రాలు మంజూరు చేసిన 2557 షెల్టర్లకుగాను.. 1995 షెల్టర్లు పనిచేస్తున్నాయని, వాటిలో 1.16 లక్షల పడకలున్నాయని ధర్మాసనానికి అటార్నీ జనరల్ వివరించారు. దీనికి ప్రశాంత్ భూషణ్.. ఒక్క ఢిల్లీలోనే 3 లక్షల మందికిపైగా నిరాశ్రయులు ఉన్నట్టు ఒక సర్వేలో వెల్లడైందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కానీ, ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు గణాంకాల ప్రకారమే ఢిల్లీలోని షెల్టర్ల సామర్థ్యం 17 వేలు (అంతమంది తలదాచుకునేటన్ని షెల్టర్లు) అని.. వాటిలోనూ కేవలం 5,900 పడకలు మాత్రమే ఉన్నాయని.. సమస్య ఎంత పెద్దదో ఈ అంకెలే చెబుతున్నాయని ఆయన వివరించారు. కాగా.. పిటిషనర్లలో ఒకరైన ఈఆర్ కుమార్.. రాష్ట్రాలవారీగా నిరాశ్రయుల సంఖ్య, షెల్టర్లు, వాటి సామర్థ్యానికి సంబంధించిన వివరాలను కోర్టుకు సమర్పించారు. దీనికి ధర్మాసనం.. ఆ అంకెలు సరైనవో కావో సంబంధి మంత్రిత్వ శాఖను అడిగి చెప్పాల్సిందిగా అటార్నీ జనరల్‌ను ఆదేశించి, కేసు తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

# బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు

మొదటి పేజీ తరువాయి...

గుడుంబా స్థావరాలపైనే దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో, రాత్రి సమయంలో మద్యం దొరుకదు కానీ మెట్ పల్లి కేంద్రంలో ఏ మధ్య రాత్రి అయిన బెల్ట్ షాప్ తలుపు తట్టిన చాలు ఏటీఎం లాగ కావలసిన మద్యం ప్రత్యక్షం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం కూడా ఉంది. ఏది ఏమైనా మెట్ పల్లి పట్టణ కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాకంతో ప్రధానంగా యువత పెడ దారిలో పయనిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు. మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడ అర్థం కాకుండా పోయింది. ఎందుకంటే ఇటీవల జరిగిన గోడవలే అందుకు నిదర్శనం.

**పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు...**

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. పల్లెల్లో పట్టణాల్లో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పేరుకు కిరాణం... అమ్మేది మాత్రం మద్యం**

మెట్ పల్లి పట్టణంతో పాటు పలు గ్రామాలలో ఎక్కువ మంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ పెట్టుకుని మరీ విక్రయిస్తున్నారు. వైన్‌షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. ఏటీఎమ్ లో కూడా అప్పుడప్పుడు డబ్బులు ఉండకపోవచ్చు కానీ మద్యం మాత్రం 24 గంటలు దొరుకుతుంది. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది. ఒకప్పుడు గ్రామాల్లో ఉదయం 4 గంటలకి చాయ్, టిఫిన్స్ అమ్మేవారు కానీ ఇప్పుడు వాటితో పాటు మద్యం అమ్మకాలు కూడా జోరుగా నడుస్తున్నాయి చూసి చూడనట్టు ఉంటున్న అధికారులు పట్టించుకోవడమే లేదు.

**సెలవు దినాల్లో జోరుగా విక్రయాలు...**

స్వతంత్ర, గణతంత్ర, గాంధీ జయంతి తదితర సెలవు దినాల్లో మెట్ పల్లి పట్టణంతో సహా అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం దొరుకుతుంది. మెట్ పల్లి పట్టణంలో ప్రధాన రహదారిపై బెల్టుషాపులలో అర్ధరాత్రి అపరాత్రి లేకుండా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని సెలవు దినాల్లో వైన్ షాపులలో వారు కొన్ని ముందుగల షాపులలో బెల్ట్ షాప్ లలో ఒకరోజు ముందుగానే అధిక మద్యం చేరవేసి మద్యం ప్రియులకు సమాచారం ఇస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల దృష్టికి రావడం లేదా వచ్చినా చర్యలు తీసుకోవడం లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**మద్యం విక్రయాలపై పట్టించుకోని అధికారులు**

బెల్టు షాపుల ద్వారా ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరుతోంది. మరింత ఆదాయాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బెల్టుషాపులను అంతర్గతంగా ప్రోత్సహిస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో మహిళల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అటు ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ.. ఇటు పోలీసులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారులు కనుసన్నల్లోనే...** జిల్లాలో మద్యం అమ్మకాలు కొన్ని కోట్ల రూపాయల్లో జరుగుతున్నాయి. జిల్లాలో వైన్స్ షాపులు, బార్‌లు నడుస్తున్నాయి. ఈ మద్యం దుకాణాలు, బార్‌లలో ప్రతీనెల కోట్ల రూపాయల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వైన్స్ యజమానులు, ఎక్సైజ్ అధికారుల అండదండలతో జిల్లా వ్యాప్తంగా ఊరూరా బెల్టుషాపులు నడుస్తున్నాయి. మద్యం అమ్మకాలు పెంచాలని ప్రభుత్వం ఎక్సైజ్ అధికారుల నుంచి ఒత్తిడి వస్తుండటంతో వ్యాపారులు సిండికేట్‌గా మారి ఎక్కువ ధరలకు ఊరూరా బెల్ట్‌షాపులు పెట్టి అనధికారికంగా మద్యం అమ్ముతున్నట్ల జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బెల్ట్ షాపులు లేకుండా చేయడంతో పాటు, మద్యం అధిక ధర విక్రయాలు అరికట్టాలని కోరుతున్నారు.

## 'ప్రజాకలం' కథనానికి స్పందన

## మురుగు కాలువలో చెత్తను

# తొలగించిన మున్సిపల్ అధికారులు

### - 'ప్రజాకలం' దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు


ప్రజా కలం PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

05 Feb 2025 - Page 3 }
https://epaper.prajakalam.com/clip/42385

ప్రజాకలం ◆ ఉమ్మడి కరీంనగర్ ◆ బుధవారం, ఫిబ్రవరి 5, 2025 5 కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి

పడకేసిన పారిశుధ్యం

- ఏడో వార్డులో నిలిచిన మురుగునీరు
- దోమలు దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు... ఇబ్బందుల్లో ప్రజలు

మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రజాకలం) : 'ప్రజాకలం' తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ఈనెల 5న మెట్ పల్లి పట్టణంలోని ఏడో వార్డులో గల ఓ కాలనీలో అప్పడు సుమారు గత 20 రోజులుగా చెత్త



చెదారం కారణంగా మురుగునీరు నిలిచిపోగా ఈ విషయాన్ని కాలనీ ప్రజలు 'ప్రజాకలం' దినపత్రిక దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 5న 'ప్రజాకలం' తెలుగు జాతీయ దినపత్రికలో ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం జరిగింది. ప్రచురించిన కథనాన్ని పరిశీలించిన అధికారులు బుధవారం మున్సిపల్ సిబ్బందితో మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులను చేపట్టారు. మురికి కాలువపై అక్రమంగా ఏర్పాటు చేసిన కట్టడాన్ని మున్సిపల్ అధికారులు



కూల్చివేసి కాలువలో పేరుకుపోయిన చిత్తచెదారాన్ని తొలగించారు. సమస్య పరిష్కారానికి తనవంతు కృషిచేసిన 'ప్రజాకలం' తెలుగు జాతీయ దినపత్రికకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.




మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం
- పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా..
- విద్యార్థులకు మానసిక ఆరో



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, ఫిబ్రవరి 13, 2025



### వైభవంగా శ్రీ గండి వెంకటేశ్వర స్వామి జాతర

## ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్




రుద్రంగి, పిబ్రవరి 12, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ గండి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి జాతర మహోత్సవనికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులు అలాగే వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహరావు పార్టీ నాయకులతో కలిసి స్వామిని దర్శించికొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వారికి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా సన్మానం చేసారు. స్వామివారి సన్నిధానంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. శ్రీ గండి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా ఎడ్ల బండి పోటీలు

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 12: బుగ్గారం మండలం కేంద్రం లో ఉన్న శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎడ్ల బండి పోటీలు నిర్వహించారు.ఇట్టి పోటీలో దాదాపు 20 బండ్లు పాల్గొనగా మొదటి బహుమతి సీతారాంపూర్ గ్రామానికి చెందిన దబ్బేటి సాయి



వెంకట్ , రెండవ బహుమతి మేడారం గ్రామానికి చెందిన మధుకర్, మూడవ బహుమతి వెనుగుమట్ల కు చెందిన ఎల్లల వినోద్ రెడ్డి లు గెల్చుకున్నారు, కాగా మొదటి బహుమతి 4గ్రాముల బంగారం, రెండవ బహుమతి 2గ్రాముల బంగారం, మూడవ బహుమతి 8తులాల వెండి ని ఆలయ కమిటీ బహుకరించారు. ప్రతి యేటా దావల్ల పౌర్ణమి తరవాత నిర్వహించే పోచమ్మ జాతర అంగరంగా వైభవంగా నిర్వహిస్తారు. పోచమ్మ రాథోత్సవం దర్శించుకోవడానికి జిల్లా లో అన్ని గ్రామాల నుండి భక్తులు తండోపాతండాలుగా తరలివస్తారు. జాతర కు భక్తులకు ఎలాంటి ఇబంది జరగకుండా పోలీస్ బందోబస్త్ కల్పిస్తారు, భక్తులకు అందరికి అన్నప్రసాధం అందిస్తారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు మాసర్తి నర్సయ్య, ఉపాధ్యక్షులు పరమల శ్రీనివాస్, కోశాధికారి కాశెట్టి రమేష్, ప్రచార కార్యదర్శి కొడిమ్యాల గంగాధర్,జాబు పోషన్న, పెద్దనవేణి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుజీత్ రావ్



మల్లాపూర్ ఫిబ్రవరి 12 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలం పాత పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి మహోత్సవానికి టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్, కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిడి సత్యం రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, ఇప్ప పెల్లి గణేష్, మొగిలి రాజేందర్, గోపిడి నరేష్, మామిడి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయంతి వేడుకలు

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం) పట్టణంలోని మోచి సంఘం వారి ఆధ్వర్యంలో మాఘ పూర్ణిమ సందర్భంగా మోచి కుల దైవం శ్రీశ్రీశ్రీ సంతు రవిదాస్ 648 వ జయంతి పురస్కరించుకొని ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో కొండ్లెపు బిజినెస్ సాయిలు, బైరి రాములు, కావల్ల పెంటయ్య, మధు, కావల్ల గంగాధర్, శ్రీనివాస్, సాగర్, మనీ, రాజు, గోపి,రవీందర్, మల్లేశం, గంగారాం,మహేందర్, సాయిలు కావల్ల నరేశ్, శంకర్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



### మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**- పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా..**

**- విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రేరణ అనే అంశంపై అవగాహన**

ఎండపల్లి, ఫిబ్రవరి 12 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎండపల్లి నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎండపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు పిల్లలకు మానసిక ఆరోగ్యము మరియు ప్రేరణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మల్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ వీరలక్మి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉంటూ భారత దేశ ప్రగతికి రథచక్రాలుగా మారాలని వారి అభివృద్ధి తో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఆమె అన్నారు అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కో-ఆర్డినేటర్ శ్రావణ్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పిల్లలు అనేక రకాల ఆకర్షణలకి ముఖ్యంగా మొబైల్ ఫోన్, డ్రగ్స్, మరియు ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులు కావద్దని, అదే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించు కుంటున్నారని వాటి నుంచి బయ టపడి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఎన్ని రకాల అవంతరాలు వచ్చినా ఆకర్షణలు వచ్చినా లోను కాకుండా మానసిక ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు




అదేవిధంగా మహిళ సాధికారత నుండి స్వప్న గారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఇప్పటి కి వయసు నిండకుండా వివాహాలు చేస్తున్నారని బాల్య వివాహాల రూపంలో బాలికల యొక్క హక్కులకు భంగం కలుగుతుందని వారు 21 సంవత్సరాల వచ్చేంత వరకు లేదా ఒక వృత్తిలో నిలకడ అయ్యేంత వరకు వివాహం చేసుకోరాదని సూచించారు. అలాగే తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నడుస్తున్న సఖి కేంద్రం కేసు వర్కర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా వారు ముందు కు వెళ్లాలని అలాగే సఖి అందించే సేవలు కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జ్యోతి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్ వాడి టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కులగణన తప్పులతడక..

**- కులగణనపై 14న రౌండ్ టేబుల్ సమావేశం**

**- 42శాతం రిజర్వేషన్ల వాగ్దానాన్ని కాంగ్రెస్ తుంగలోతొక్కింది**

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




గోదావరిఖని, ఫిబ్రవరి 12: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని బీసీలను అనుగదొక్కేందుకే రెవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలను కులగణన పేరుతో సర్వే చేపట్టిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణన సర్వే అంతా తప్పులతడకని కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసానికి కెరాఫ్ అడ్రస్ అని పేర్కొన్నారు. రీ-సర్వే నిర్వహించకుంటే బీసీల పక్షాన ఉద్యమం చేస్తామన్నారు. ఈనెల 14న గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహించే బిసి రౌండ్ టేబుల్ సమావేశానికి అందరూ హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. సర్వేలో పేరుతో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి ఓసీల జనాభాను పెంచారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సకలజనుల కుటుంబాల సర్వేకు ప్రస్తుతం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కనీవినీ ఎరుగని రీతిలో 24 గంటల్లో సమగ్ర కుటుంబ సర్వే చేయించారన్నారు. కులగణనపై ఈ నెల 14న గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో చేపట్టే రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్, బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, అచ్చ వేణు, కల్వచర్ల కృష్ణవేణి, సట్టు శ్రీనివాస్ అల్లం అములయ్య సంధ్యారెడ్డి, కోడి రామకృష్ణ, వెంకన్న కిరణ్ జీ, సారయ్య నాయక్ వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చిలోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు

గోదావరిఖని, ఫిబ్రవరి 12: (ప్రజా కలం ప్రతినిధి) మార్చిలోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు సాధించడమే లక్ష్యంగా రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్, కమిషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లు నిత్యం పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తున్నారు. బుధవారం నాటికి ప్రైవేటు ఆస్తుల ఇంటి పన్ను 53 శాతం, ప్రభుత్వ ఆస్తుల నుండి 92 శాతం వసూలు కాగా మిగతా బకాయలు వసూలు చేయడానికి కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి నేతృత్వంలో నగరపాలక సంస్థ ఆర్ఓ ఆంజనేయులు, ఆర్ఐ శంకర్ రావు ఆద్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ స్వయంగా మొండి బకాయదారుల ఇళ్లకు వెళ్ళి అవగాహన కల్పిస్తున్నారు. పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని సూచిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలకు మైకులు అమర్చి వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. ఏళ్ల తరబడి వసూలు



కాని భారీ మొత్తం బకాయలను వసూలు చేయడానికి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఇచ్చిన నోటీసులకు స్పందన వచ్చిన నేపథ్యంలో ఇదే తరహాలో మరికొన్ని ఆస్తులకు కూడా ఈ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బకాయదారులు పన్నులను ఫిబ్రవరిలోగా చెల్లించనట్లయితే మార్చి నెలలో చట్ట ప్రకారం ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి తెలిపారు. జప్తుల బారిన పడకుండా సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు.

## ఆర్జీ-1లో అధికారుల క్వార్టర్స్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ఫిబ్రవరి 12: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి రామగుండం ఏరియా-1లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో క్వార్టర్స్ కౌన్సెలింగ్ బుధవారం నిర్వహించారు. క్వార్టర్స్ కౌన్సెలింగ్ లో ఎస్సీ, ఎ-బి-ఓల్డ్, బీసీ టైప్ క్వార్టర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. క్వార్టర్ కౌన్సెలింగ్ లో మొత్తం 30 క్వార్టర్లకుగాను 30 మంది దరఖాస్తు చేసుకున్నారు. క్వార్టర్లను అర్హత, పదవిని బట్టి క్వార్టర్లను ఇచ్చారు. క్వార్టర్ కౌన్సెలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో యస్.ఓ.టు జీఎం గోపాల్ సింగ్ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి సీనియర్ పిఒ హనుమంతరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజా కలం) శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30 వార్షికోత్సవ పురస్కరించుకొని కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము సత్యనారాయణ స్వామి కథలు ప్రత్యేక అభిషేకము కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పరిమి నరసయ్య గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్ , వాల్గొట్ పురుషోత్తం, ఆర్మూర్ రాజేశ్, ప్రోహార్ హేమాచందర్, గుండు నాగేశ్,సురేశ్,లక్ష్మణ్ ప్రవీణ్, తోపారపు నాగయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురూజీ సంతు రవిదాస్ జయంతి



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజా కలం) పట్టణంలోని మోచి సంఘం ఆధ్వర్యంలో గురూజీ సంత్ రవిదాస్ 648 వ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సంఘ భవనం నుండి పట్టణంలోని పలు మాడవీధులలో కులదైవం శ్రీశ్రీశ్రీ సంత్ రవిదాస్ రథయాత్రను ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోచి సంఘం అధ్యక్షులు బైరి రాజేశ్వర్,ఉపాధ్యాయులు బొర్రోల్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు చింతకింది భూమయ్య,గౌరవ సలహాదారులు బొర్రోల్ల నారాయణ, బొర్రోల్ల సాయిచందు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## 33 కేవి లైన్ ను ప్రారంభించిన విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి



గొల్లపెల్లి ఫిబ్రవరి 12 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్న పేట గ్రామంలోని సబ్ స్టేషన్ లో మూడు కిలమీటర్ల మేర కొత్త 33 కెవి లైన్ ను బుధవారం జిల్లా విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి రాజిరెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగదారులకు డిమాండ్ కు దృష్ట్యా ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామని తెలిపారు. దీని విలువ సుమారు 27,36,124 ఉంటుందని ఈ లైన్ వల్ల గుల్లకోట సబ్ స్టేషన్ నుండి మల్లన్నపేట సబ్ స్టేషన్ కి నిరంతరాయంగా విద్యుత్ ను అందించవచ్చన్నారు. వేసవి కాలం దృష్ట్యా రైతులకు చాల ఉపయోగంగా ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏడిఈ వరుణ్ కుమార్ ఏఈ రాకేష్ కుమార్ ఎస్ ఎల్ ఐ రమణ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు..

**ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్**



గోదావరిఖని, ఫిబ్రవరి 12: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరినది పరివాహక ప్రాంత వనదేవతలు శ్రీసమ్మక్క- సారలమ్మను సింగరేణి ఆర్జీ-1 జి.ఎం. డి. లలిత్ కుమార్ దర్శించుకున్నారు. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణి సంస్థ ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను జీఎం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లడుతూ.. సింగరేణి సి అండ్ ఏండీ, ఎంఎస్ఏ సూచనల మేరకు ఎంతో మహిమగల అమ్మవారి దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయటానికి అనుమతులు వచ్చాయన్నారు. వారి సూచనల మేరకు భక్తులకు అవసరమైన అన్నిరకాల ఏర్పాట్లు చేపడుతున్నామని జీఎం తెలిపారు. సింగరేణి సంస్థ ఆర్జీ- 1 ఏరియా సహకారంతో భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం, అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు కోసం విద్యుత్తు సౌకర్యం, స్నానఘట్టాలు, పరిసర ఆలయ ప్రాంగణమంత లైటింగ్ తదితర ఏర్పాట్ల కోసం సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఐఇడి ఆంజనేయులు, ఎన్విరాన్మెంట్ ఆంజనేయప్రసాద్, ఏరియా వ్కషాప్ జితేందర్‌సింగ్, ఎస్సీ సివిల్ వరప్రసాద్, ఆలయ కమిటి సభ్యులు పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, జెక్కబోయిన కనకయ్య, మోహన్ రెడ్డి, బంగారు చిన్నరాజన్న, వెంకన్న, సాయిలు, జనగామ సాయిలు, అర్కుటి రాయమల్లు, రామచందర్, సుందర్రాజు, ముదారి నగేష్, భూమయ్య, ఉదరి కనకయ్య, వెంకన్న, ఆశలు, ఈశ్వర,ఎర్ర మల్లయ్య, పర్వతాలు,భూమయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా ముత్యం రాము

పెద్దపల్లి,ఫిబ్రవరి 12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా ముత్యం రాము ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు బుదవారం రాముకు నియామక పత్రాన్ని అందజేశారు.బీసీల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ముత్యం రాము సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షుడు ముత్యం రాము మాట్లాడుతూ బీసీ వర్గాలను అన్నిటిని ఏకతాటిపై తీసుకొచ్చి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.బీసీల సమస్యలపై పోరాడేందుకు ముందుంటానని తెలిపారు.తన నియామకానికి సహరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు,నియమించిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ కు ముత్యం రాము కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రభుత్వ అధ్యాపకుల సంఘం నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ



పెద్దపల్లి,ఫిబ్రవరి 12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బుదవారం జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఐఇఓ కల్పన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని,సరళమైన పద్ధతిలో బోధించాలని అధ్యాపకులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డెక్ సభ్యులు సలీం,శ్రీధర్,తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేశం,ట్రెజరీ నరేష్,ఉపాధ్యక్షులు రామకృష్ణ,విజయేందర్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



గొల్లపెల్లి ఫిబ్రవరి12 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో బుధవారం రోజు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి.గత నాలుగు రోజుల నుండి విగ్రహ ప్రతిష్ట , కళ్యాణం,రథోత్సవం కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు కుర్మచలం సత్యనారాయణచారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణ మధ్యశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.భక్తులకు తాండ్ర ప్రసన్న ఆత్మచరన్ రావు అన్నప్రసాద వితరణ చేశారు.జగిత్యాలకు చెందిన సత్యం,వెంకట సాయి,సందీప్,ఆదిశేషు , అన్నమయ్య పద యజ్ఞం ఆర్కెస్ట్రా బృందం సంగీత విభావరి భక్తి పాటలతో హొరెత్తించాయి. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలయ అర్చకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వ్యాయామ విద్యా సంఘం ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ




పెద్దపల్లి,ఫిబ్రవరి 12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా వ్యాయామ విద్య సంఘం ఉద్యోగుల ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండర్ ను బుధవారం డిఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ.సురేష్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఈఓ మాధవి మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత,శారీరక మానసిక దృఢత్వం పెంపొందుతాయని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ కార్యదర్శి కొమ్రోజు శ్రీనివాస్,వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వేల్పుల సురేందర్,దాసరి రమేష్,రాష్ట్ర సంఘం బాధ్యులు కడారి రవి,జిల్లా సంఘం బాధ్యులు సిహెచ్ శైలజ,తాండ్ర ప్రణయ్, వేల్పుల హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలి

### - మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్

కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 12:(ప్రజాకలం ప్రతినిధి)యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలాని మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ యువతకు సూచించారు.బుధవారం ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాల మేరకు కాల్వశ్రీరాంపూర్ లోని యువతకు క్రీడా సామాగ్రి ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవెన సదయ్య,సర్పంచ్ మాదాసు సతీష్,సునీల్ రావు తదితరులు ఉన్నారు.




## అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే నాయకులతో చర్చ గోష్టి

### - రోడ్డు సౌకర్యాల కోసం పరిశీలనలు..

ఓదెల,ఫిబ్రవరి12 :(ప్రజాకలం ప్రతినిధి) మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకులతో చర్చ గోష్టి నిర్వహించారు.పద్మశాలి కుల సంఘం భవనం మరమ్మతులు,చేనేత మగ్గాల ఏర్పాటు కోసం కమ్యూనిటీ హాల్ సందర్శన,తారకరామ కాలనీ నుండి డి 86 ప్రధాన కెనాల్ వరకు గ్రావెల్ రోడ్డు పనులను పర్యవేక్షించి ఓదెల మల్లికార్జున ఆలయం నుండి అబ్బిడిపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షణ చేసి రోడ్డు డైవర్షన్ కోసం స్థానికులతో చర్చించి పనులు త్వరతగతిన సాగించాలని సూచించారు.మండల కేంద్రం ఓదెలలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానికులు ఎమ్మెల్యేకు వివరించగా దశలవారీగా ఓదెలను అభివృద్ధి దశలో పయనిష్టకు తాను శక్తివంతం లేకుండా కృషి చేస్తానని,ఓదెల చుట్టుపక్కల సైతం రోడ్లను ఏర్పాటు చేయుటకు పరిశీలన సాగిస్తున్నట్లు పథకం ప్రకారంగా అభివృద్ధి చేయుటకు



అందరూ ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,నాయకులు చీకట్ల మొండయ్య, ఆకుల మహేందర్,చిన్న స్వామి,తీర్థాల వీరన్న,పిట్టల నర్సింగం,చింతం కుమారస్వామి,బోడగుంట నందన్న,కానుగంటి శంకరయ్య,నాగపురి రవి గౌడ్,రెడ్డి రజనీకాంత్,చొప్పరి రాజయ్య,వంగ రాయమల్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను బొప్పాయి తోటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

పాలేరు ఫిబ్రవరి 12(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని బుధవారం గోపాలరావుపేట గ్రామం లో నేరుగా వరి విత్తే పద్ధతిప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించిన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు

తేదీ 12.02.2025 నా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి , వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కత్తుల రవీందర్, కూసుమంచి మండలంలో ఉన్న గోపాల్ రావు పేట గ్రామంలో నేరుగా వరి విత్తే పద్ధతి ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.

వరి.. ఖమ్మం జిల్లాలో వరి అనేది ముఖ్యమైన ఆహారపంట. ఇటీవల కాలంలో రుతుపవనాలు ఆలస్యంగా రావడం చేత వర్షాలు సకాలంలో కురవక,నీటి లభ్యత లేక నారు ముదిరిపోవడం నాట్లు ఆలస్యం అవుతున్నాయి. దీంతోపాటుగా తరువాత రబీ పంట సాగు కూడా ఆలస్యం అవుతుంది. దీంతో దిగుబడులు తగ్గిపోతున్నాయి. దీనికి తోడు కూలీల కొరత ఒకవేళ కూలీలు లభించినప్పటికీ చిన్న సన్నకారు రైతులు భరించలేని కూలీల రేట్లు, వీటన్నింటి వలన పెట్టుబడులు గణనీయంగా పెరిగి రైతులు పాలిట పెన్ను సమస్యగా మారాయి ఈ నేపథ్యంలో వరని నాట్లు వేసి పండించే సాంప్రదాయ పద్ధతి కన్నా నేరుగా వృక్తి సాగు చేయడం వలన వంటకాలన్నీ కోల్పోకుండా సకాలంలో వరి పంటను సాగు చేసుకుని తదనంతరం వేసే రెండవ పంట నుండి కూడా మంచిది సాధించవచ్చు. దీంతోపాటుగా సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర ఆదాయాన్ని గడించవచ్చు అని వివరించారు.

లిప్రస్తుతం వరి పిలకవేసే దశలో ఉంది. ఈ దశలో ఉన్న వరిలో కొన్ని చీడపీడలు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది.

ఆకు ముడత

ఆకు ముడత గమనించినట్లయితే తొలి దశలో ఎసిఫేట్ 75 ఎస్.పి. 1.5 గ్రా లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్.పి 2గ్రా లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ. లేదా ఎ ఫ్లూబెండమైడ్ 20 డబ్ల్యు.జి 0.25గ్రా. లేదా ఫ్లూబెండమైడ్ 480 ఎస్. సి 0.1 మి.లి, లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారి చేసుకోవాలి.

కాండం తొలిచే పురుగు

లితక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువ వుండడం వలన కాండం తొలిచే పురుగు ఆశించడానికి అనుకూలం. ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుంది.



ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు లేదా కార్డావ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.వి 2గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 యస్.సి 0.3 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

సుడి దోమ

లిపగటి ఉష్ణోగ్రతలు 25-30 రాత్రి ఉష్ణోగ్రతలు 21-20లీ సెల్సియస్ మధ్య ఉన్నప్పుడు

వరి పండించే అన్ని ప్రాంతాల్లో రెండు రకాల దోమలు (గోధుమ రంగు దోమ, తెల్లవీపు దోమ) ఆశిస్తాయి. పిల్ల మరియు పెద్ద దోమలు నీటి పైభాగంలో దుబ్బుల మొదళ్ళ దగ్గర వుండి రసం పీల్చటం వలన పైరు లేత పసుపు వర్ణానికి మారుతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టులాగా తేలియాడుతూ కనబడుతుంది. పైరు సుదులు సుడులుగా వలయాకారంలో ఎండిపోతూ ఉంటుంది. దీనినే హాపర్ బర్న్ అంటారు. ఉదృతి ఎక్కువైతే పొలం ఎండిపోయి పడిపోవటం, తాలు గింజలు ఏర్పడడం లేదా నూర్చినప్పుడు నూక అవ్వటం జరుగుతుంది. సుడిదోమ వల్ల "గ్రాసీ స్టంట్" అనే వైరస్ తెగులు వ్యాప్తి చెందుతుంది.

లిఉదృతి ఎక్కువగా ఉంటే డైనోటెఫ్యురాన్ 20 యస్.జి 0.4 గ్రా. లేదా బ్యూప్రొఫెజిన్ 1.6 మి.లీ. లేదా పైమెట్రోజైన్ 50 డబ్ల్యు.జి 0.6 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

అగ్గి తెగులు

రాత్రి ఉష్ణోగ్రతలు 20లీ సెల్సియస్ కన్న తగ్గినపుడు, పగటి ఉష్ణోగ్రతలు 25-30లీ సెల్సియస్ ఉన్నప్పుడు, వారం రోజుల పాటు మంచుకురవడం ఉండటం అగ్గితెగులు వ్యాప్తి చెందటానికి చాలా దోహదం చేస్తాయి.

లి పైరుపై తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ/లీటరు నీటికి చొప్పున కలుపుకొని తెగులు ఉధృతిని మరియు నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం




మధిర ఫిబ్రవరి 12( ప్రజా కలం ప్రతినిధి )

మధిర ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని మధిర సిఐ మధు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ అపార్ట్ మెంట్లో, దుకాణాల్లో, వాణిజ్య సముదాయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వంద మంది పోలీసులు చేసే పని ఒక్క సీసీ కెమెరా పని చేస్తుందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దుకాణాల్లో ఎటువంటి సంఘటనలు జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. వ్యాపారులు తప్పనిసరిగా దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా అపార్ట్మెంట్లలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అపార్ట్మెంట్ లోనికి అపరిచిత వ్యక్తులు వచ్చినా వెంటనే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఖమ్మం కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి రెహమాన్ సూచనల మేరకు మధిర సర్కిల్లో ప్రతి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు వ్యాపారులకు సిసి కెమెరాల పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా గంజాయి గుట్కా మత్తుపదార్థాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఇప్పటికే విద్యార్థులకు మధిర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు. ప్రజలు ఎటువంటి ఆపదలో ఉన్న తక్షణమే 100 ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు చేరుకొని ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటారని ఆయన తెలిపారు అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## పత్తి కొనుగోలుకు ఆధార్ వేలిముద్రల గుర్తింపు లో సాంకేతిక లోపం

### - మూడవరోజు మురాయించిన ఆధార్ అతంటికేషన్

ఎండపల్లి, ఫిబ్రవరి 12 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని కొత్తపేట గ్రామంలో శాతవాహన జిన్నింగ్ మరియు ప్రాసెసింగ్ పత్తి కొనుగోలు కేంద్రంలో భారతీయ పత్తి సంస్థ వరంగల్ బ్రాంచ్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ వెల్గటూరు సంయుక్త ఆధ్వర్యం లో కొనసాగుతున్న పత్తి కొనుగోలుకు ఆధార్ వేలిముద్రల గుర్తింపు లో సాంకేతిక లోపం ఏర్పడడంతో గత మూడు రోజుల నుంచి పత్తి కొనుగోలు నిలిచిపోవడం తో పత్తి రైతులు గగ్గోలు పెడుతున్నారు సోమ మంగళవారం పత్తి కొనుగోలు సాగక పోవడంతో మంగళవారం రోడ్డెక్కిన రైతులకు బుధవారం కూడా చుక్కెదురైంది. గత మూడు రోజులుగా జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు నిలిచి పోవడంతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు ఆధార్ ప్రమాణీకరణ దేశ, ప్రపంచ వ్యాప్త తీవ్ర అసౌకర్య సమస్యగా మారడం పై జగిత్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి డి. ప్రకాష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వెల్గటూరు కార్యదర్శి వేముల హరికృష్ణను వివరణ కోరగా ఆధార్ ప్రామాణీకరణ కు సాంకేతిక సమస్య పత్తి రైతులకు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ లకు తీవ్ర ఇబ్బందిగా మారిందని త్వరలోనే సాంకేతిక సమస్య సద్దుమనిగే అవకాశాలున్నాయని వారు తెలిపారు.



## నిజామాబాద్ లో ఫొటో జర్నలిస్టు మృతి

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం)నిజామాబాద్ లో అనారోగ్యంతో సీనియర్ ఫొటో జర్నలిస్టు రమణ మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆయన పలు వార్త పత్రికల్లో ఫొటోగ్రాఫర్గా పనిచేశారు. కాగా ఆయన మృతి పట్ల జర్నలిస్టు సంఘాల నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు నివాళులు అర్పించారు.



## తాళం వేసిన ఇంట్లో చోరీ



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం) ఇంటికి తాళం వేసి కుటుంబం కుంభమేళాకు వెళ్లగా గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన నిజామాబాద్లో జరిగింది. కంఠేశ్వర్ బైపాస్ రోడ్లో నివాసం ఉండే శేఖర్ కుటుంబంతో కలిసి సోమవారం కుంభమేళాకు వెళ్లారు. కాగా అదే రాత్రి దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోని 2 తులాల బంగారం, 40 వేల నగదు అపహరించినట్లు బాధితుడు తెలిపారు.

## నిజామాబాద్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం:



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం)

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పెద్దమ్మ కాలనీ ఏరియా, ఆర్టీసీ కాలనీ, పాలిటెక్నిక్ కాలేజ్ మైదానంలో మార్నింగ్ వాక్ చేస్తున్న ఉపాధ్యాయులను బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. టీచర్స్ హక్కుల కోసం, వారి డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి : డాక్టర్ వినయ్ ధన్పాల్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఖేలో భారత్ బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా వినయ్ ధన్పాల్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, శారీరక, మానసిన దృఢత్వం కోసం విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా ఖేలో భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు.



## ముస్లిం స్మశాన వాటికలను పరిశీలించిన కమిషనర్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం) నిజామాబాద్ నగరంలోని పలు ముస్లిం స్మశాన వాటికలను నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షబ్-ఎ-బరాత్ సందర్భంగా పడిపోయిన, ఎండిన మొక్కలను తొలగించాలని, స్మశాన వాటికల నుంచి చెత్తను తొలగించాలన్నారు. అలాగే స్మశాన వాటికల్లో పాడైన లైట్లు బాగు చేయాలని సూచించారు. మున్సిపల్ ఉద్యోగులు అదనపు కృషి చేయాలని, పరిశుభ్రంగా స్మశానవాటికలను నిర్వహించాలని ఆదేశించారు.

## విద్యార్థులు ఆటల్లో రాణించాలి



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం)విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించి మైదానంలో ఆటలు ఆడాలని డాక్టర్ ధన్పాల్ వినయ్ కుమార్ సూచించారు. ఎబివిపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఖేలో భారత్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కావొద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రాంత సంఘటన మంత్రి లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలు కేటాయించండి: ఎంఐఎం




నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా కలం) నిజామాబాద్ మదీనా ఎక్స్ రోడ్డు, ధర్మపురి హిల్స్, బాబన్ సాహబ్ పహాడీ ఎక్స్ రోడ్డులోని నివాసితులకు రేషన్ దుకాణాలు కేటాయించాలని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ బుధవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఆయా ప్రాంతాలలో రేషన్ దుకాణాలు లేకపోవటంతో పేద ప్రజలు 4 నుంచి 5 కి.మీ ప్రయాణించి ఇబ్బందులు పడుతూ నిత్యావసర సరుకులు తెచ్చుకుంటున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లారు.

## రెంటాల రమేష్ నీ పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన భూక్యా సురేష్ నాయక్



పాలేరు ఫిబ్రవరి 12( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం రూరల్ బుధవారం మండలంలోని ,ఏం వెంకటాయపాలెం కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రెంటాల.రమేష్ ఇటీవల క్యాన్సర్ కు గురై హైదరాబాద్ లోని యశోదా హాస్పిటల్ లో చికిత్స పొంది, ఏం.వెంకటాయపాలెం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,ఖమ్మం రూరల్ మండల నాయకులు నాగండ్ల.ఉపేందర్,పాపిట్ల.శ్రీను,గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,రాజ్ కుమార్,సురేష్,వెంకటేశ్వర్లు,యుగంధర్,సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి



మధిర ఫిబ్రవరి 12 (ప్రజా కలం ప్రతినిధి)

మధిర ఎస్హెచ్ఓ గా ఐపీఎస్ రుత్విక్ సాయి బాధ్యతలు స్వీకరించారు. ఐపీఎస్ మూడు నెలలు ట్రైనింగ్ పీరియడ్ లో ఉంటానని తెలియజేశారు. లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతానని అలాగే యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని, త్రిబుల్ రైడింగ్ పై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని, గంజాయి అమ్మిన, కొన్న చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేసినారు

# జీళ్ళచెరువులో శ్రీవారి "కల్యాణం.. వైభోగం.."

### అంగరంగవైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కల్యాణం
### వేడుకలో పాల్గొన్న దయాకర్ రెడ్డి, బాలసాని, స్వర్ణకుమారి, శ్రీనివాస్ రెడ్డి
### కనులారా తిలకించిన వేలాది మంది భక్తులు - అన్నదానం ప్రారంభించిన దయాకర్ రెడ్డి

పాలేరుఫిబ్రవరి 12( ప్రజా కలం న్యూస్)

కళ్యాణం.. కమనీయం..శ్రీనివాసుడి కళ్యాణం.. వైభోగం.. పద్మావతి సమేత శ్రీనివాసుడి కళ్యాణం కమనీయంగా జరిగింది. అభిజిత్ లగ్నం..దైవసుముహూర్తమున అర్చకుల అత్యంత వేదమంత్రోచ్ఛ ప్రవచనాలతో శ్రీ వెంకటేశ్వరుడి పరిణయం అత్యంత వైభోపితంగా జరిగింది. ఈ వేడుకను వేలాది మంది భక్తులు కనులారా తిలకించు పునితులయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించి, భక్త మహాశయులకు కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత వైభోపేతంగా జరిగిన ఈ కల్యాణ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కోరికలను తీర్చాలని వేడుకున్నారు. తమ మొక్కులను చెల్లించుకున్నారు.. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి, లక్ష్మినారాయణ, దేవాలయ మేనేజర్ జగన్ మోహన్ రావు, జూనియర్ అసిస్టెంట్ మురళీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

**ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు..**

తెలంగాణలోని చిన్న తిరుపతిగా పేరుగాంచిన కూసుమంచి మండలం జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 28 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవాలయ పాలకమండలి, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గడిచిన ఐదు రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు వేదమంత్రోత్సవం నడుమ కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహిస్తున్నారు. ఉదయం ఏడు గంటల నుండి 8 గంటల వరకు నిత్యహోమం, బలిహరణం ప్రామోదిక ఆరాగింపు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, గోష్టి కార్యక్రమం జరిగింది. అనంతరం 10 గంటలకు అర్చకులు ఎదురుకోలు కార్యక్రమాన్ని భక్తిపార్వశంతో వేలాది భక్తుల నడుమ కొనసాగించారు. జానపద నృత్యం చేస్తూ ఎదుర్కోలు ఉత్సవాన్ని అర్చకులు జరుపించారు. ఈ వేడుకను భక్తులు కనులారా తిలకించారు.

**వైభవంగా శ్రీవారి కల్యాణం**

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనముతో, శ్రీ పాంచరాత్ర ఆగమ ద్రావిడ వేద ప్రబంధ పారాయణాదులతో జీళ్ళచెరువు శ్రీనివాసుడి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అభిజిత్ లగ్నంలో దైవముహూర్తం మధ్యాహ్నం 12 గంటలకు పద్మావతి సమేత శ్రీనివాసుడి కళ్యాణ వేడుక అత్యంత వైభవంగా జరిపించారు.యాజ్ఞకులు వెలగలేటి రామానుజశార్యులు సహాయకులు చిలకమర్రి స్వామినాథ్, కిరణ్, వంశీ, రంగనాథ్, రంగ బాలాజీ వేధమంత్రోత్సవ నడుమ శ్రీవారి కల్యాణం జరిపించారు. ప్రధాన అర్చకులు చిలకమర్రి సీతారామానుజచార్యులు, అప్పలాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు, జనార్ధన చార్యులు, వైభవంగా కళ్యాణ వేడుకలను జరిపించారు. వేలాదిమంది భక్తుల నడుమ సాగిన ఈ కళ్యాణ



వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పదుల సంఖ్యలో దంపతులు పీఠలపై కూర్చొని స్వామివారికి పెళ్లి వేడుకను నిర్వహించారు.

**వేడుకలో హాజరైన ప్రముఖులు..**

జీళ్ళచెరువు గ్రామంలో జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత నాయకులు, ఖమ్మం క్యాంపు కార్యాల ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు హాజరయ్యారు. కల్యాణ వేడుకలో కూర్చొని పూజలు అనంతరం స్వామి దర్శించుకున్నారు. దేవాలయ పాలక చైర్మన్ వెంకట లక్ష్మి, పాలక సభ్యులు రైతు గాని శేఖర్ బాలబోయిన శ్రీనివాస్, రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడిల్లి వెంకన్న, బెల్లం రామారావు, కత్తి రాధమ్మ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అతిథిలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కేవలం నుంచి కూసుమంచి నేలకొండపల్లి మండల నాయకులు మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, కొండ శ్రీనివాసరావు, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరశురాం, కనతాల నాగయ్య, నెల్లూరు భద్రయ్య, శాఖమూరి రమేష్, అంబాల లింగయ్య, అయితగాని నాగేశ్వరరావు, అయితగాని రాంగోపాల్,ఐ. ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు.

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి**

స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జీళ్ళచెరువు గుట్టపై మహా అన్నదాన కార్యక్రమాన్ని నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన చెరువు సత్యనారాయణ రావు జ్ఞాపకార్థంగా వారి సతీమణి స్వర్ణ కుమారులు చెరువు సందీప్ రావు - సాయి నిచ్చల దంపతులు ఏర్పాటు చేయగా ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాల ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అలాగే కూసుమంచి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.వాహనాలు రాకపోవులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే దేవాలయ పాలకమండలి ఆధ్వర్యంలోభక్తులకుఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## వయసులో చిన్న సేవలో మిన్న మానవ సేవే మాధవ సేవ అని నమ్మే సదర్ శీను

### తనకు తోచిన సహాయం చేసి మానవత్వం చాటుకున్న సదర్ శీను



(నందిగామ జనవరి12 ప్రజా కలం ప్రతినిధి) నందిగామ మండల కేంద్రంలోని 9 వ వార్డులో దాసరి రమేష్ అనే వ్యక్తికి గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నా విషయం తెలుసుకున్న కేశమోని శ్రీను యాదవ్ (సదర్ శీను)ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు16000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. క్యాన్సర్ బాధితుడు దాసరి రమేష్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా నాకు తోచిన సహాయం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆహార పదార్థాలు ప్రతిదీ కల్తీ జరుగుతుందని ప్రజలు కల్తీ ఆహారం,ప్లాస్టిక్ వాడకం ఎక్కువ అవ్వడంతో క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ఎంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అందుకే,ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతవరకు దూరం చేసి ఆరోగ్యంపై దృష్టి సారించాలని తెలియజేసారు,మనం సంపాదించిన సంపాదనలో పేద వారికి సాయం చేయడంలో తృప్తి, మనసుకి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గుండయ్య, రామచందర్,చిన్న ,పవన్ శివాజీ, అగ్గి తరుణ్ ,గణేష్,సాయి,జాను,శంకర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.....

## రాష్ట్రస్థాయిలో బాలభారతి విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు

### జనరల్ నాలెడ్జ్ పోటీల్లో ప్రథమ స్థానం..




తల్లాడ, ఫిబ్రవరి 12 (ప్రజా కలం న్యూస్):

హైదరాబాద్, 10 ఫిబ్రవరి 2025 అక్షర నిర్మాణ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహామేధాలి సాధారణ జ్ఞాన (జీకే) పోటీలో బాల భారతి విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయలి స్థానాలు సాధించారు. ఈ పోటీ రవీంద్ర భారతి, హైదరాబాద్లో ఘనంగా జరిగింది.ఈ పోటీలో ఎన్. లక్ష్మి శ్రీజ రాష్ట్ర స్థాయి 1వ ర్యాంక్, సుధా అవినాష్ 2వ ర్యాంక్, సుంకర పూజిత 3వ ర్యాంక్లి సాధించి విద్యాలయానికి గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ మండల విద్యాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్,పాఠశాల సంచాలకులు కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, కేఎస్ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి రామరావు, ఇన్చార్జ్ యాచమనేని శశాంక్ అభినందనలు తెలిపారు. వారు విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉత్తమంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఖమ్మం ఫిబ్రవరి12 (ప్రజాకలం న్యూస్)

జిల్లాలో నిర్వహించు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. నామినేషన్లు ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 13న ముగుస్తుందని, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు గురువారం వరకు తెలుస్తాయని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంతకుముందు మాస్టర్ ట్రైనర్ లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి లు పోలింగ్ నిర్వహణపై వివరిస్తూ,ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నదని, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సిబ్బంది అవగాహన కల్పించుకోవాలని, ప్రిఫరెన్షియల్ ఓటింగ్ విధానంతో ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహనతో ఉండాలని అన్నారు.

ఫిబ్రవరి 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు వేసేందుకు గుర్తింపు పొందిన ఐడిని ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు.

ఓటర్ గుర్తింపు జరిగిన తర్వాత పోలింగ్ కేంద్రంలో ఉన్న రెండవ అధికారి ఓటరు వివరాలను నమోదు చేసుకొని, ఓటర్ సంతకం తీసుకొని బ్యాలెట్ పేపర్ జారీ చేయాలని, సంతకం చేయని పక్షంలో బ్యాలెట్ పేపర్ జారీ చేయవద్దని అన్నారు. బ్యాలెట్ పేపర్,



వాయిలెట్ స్కెచ్ పెన్ తో సహా ఓటర్ కు అందిస్తూ అవసరమైతే ఓటింగ్ విధానాన్ని తెలియజేయాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ లో ఓటు వేసి, బ్యాలెట్ పేపర్ ను మడిచి బ్యాలెట్ బాక్స్ లో వేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు.

పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రేసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు.

పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే ఉదయం 10.00, మధ్యాహ్నం 12.00, 2.00 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4.00 గంటలకు పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని అన్నారు.

చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండుసార్లు పరిశీలించుకోవాలని , విధులను పక్కాగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలు టీవీఎం విద్యార్థులు

మధిర ఫిబ్రవరి 12 (ప్రజా కలం ప్రతినిధి)

మధిర పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పదవతరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్ష లో విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల టీవీఎంమధిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థి చింతోజు సాయి గౌతమ్, ద్వితీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల టీవిఎం మధిర విద్యార్థి మాఘం యశ్వంత్, తృతీయ బహుమతి ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి విద్యార్థి దునుకు అఖిల్ సాధించి జిల్లా స్థాయి పరీక్షకు ఎంపికయ్యారు.మండలస్థాయి ప్రతిభా పాటవ పరీక్ష విజేతలకు పరిశ సీతారత్న చారిటబుల్ ట్రస్ట్ తరపున జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు ముఖ్య అతిధి మర్లపాడు ప్రధానోపాధ్యాయులు శ్రీ పెనుమత్స భీమరాజు అందించి, అభినందించారు. ముందుగా



మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్షను మండల విద్యాదికారి, టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ప్రభాకర్ ప్రారంభించగా కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిదానపురం ప్రధానోపాధ్యాయులు నారాయణ దాన్, ఇల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రషీద్, మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాలోత్ వినోద్ నీ పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



పాలేరు ఫిబ్రవరి 12(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్ మండలం, బుధవారం కాశీరాజుగూడెం,వాలియ తండ కి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాలోత్.వినోద్ ఇటీవల యాక్సిడెంట్ కు గురై ఖమ్మం లోని సృజన హాస్పిటల్ లో చికిత్స పొంది, కాసిరాజుగూడెం,వాలియా తండ లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వినోద్ ని పరామర్శించారు.వారికి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,సత్తార్, తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమలం పార్టీకి ఓటు వేయాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు



ఆరేపల్లి : భారతీయ జనతా పార్టీ వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆరేపల్లి సమీపంలోని వజ్ర గార్డెన్స్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న సరోత్తం రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని తెలంగాణ ఉ ద్యమ సమయంలోనూ, 'సకల జనుల సమ్మె'లో 32 రోజుల పాటు వేలాది మంది ఉపాధ్యాయులతో కార్యక్రమాలు నిర్వహించారు.CPS రద్దుకై ఉపాధ్యాయుల తరఫున పోరాటం చేశారు.11వ PRC కోసం ఇందిరా పార్కులో ధర్నాలు నిర్వహించారు.GO 317 ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని,సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పులి సరోత్తం రెడ్డిపోటీ చేస్తున్నారు. కాబట్టి మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తుపై వేసి ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు,రాష్ట్రా కార్యవర్గ సభ్యులు Dr విజయ్ చందర్ రెడ్డి,గుజ్జ సత్యనారాయణ,నియోజకవర్గ ఇంచార్జి చంద్ర శేఖర్,కొండేటి శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్,గురు ప్రసాద్,రామ్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్,ముల్క ప్రసాద్ గారు మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడమే శివాని విశ్వరూపం




హనుమకొండ ఫిబ్రవరి 12 ప్రజా కలం ప్రతినిధి

ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికి సాధ్యమే కానీ సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివానికే సాధ్యం.నేడు ప్రకటించిన జే ఈ ఈ మెయిన్స్ సీజన్ -%×% 2025 ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు.కే శ్రీ తేజ 97.97,జి.రమేష్ 95.88,జి. తరుణ్ 95.66,ఏ న్, అన్సిక95.30,ఎండి.అన్వర్ పాషా 94.84 సాధించడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన జె మైన్స్ సీజన్ -%×%-2025 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తూ మంచి పెర్సెంటిలే సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టీ.స్వామి,ప్రిన్సిపల్స్ జి సురేందర్ రెడ్డి,వి.చంద్రమోహన్,డైరెక్టర్లు టీ. రాజు,ఎన్ ర మేష్,ఏ.మురళీధర్,వి. సురేష్,ఎస్.సంతోష్ రెడ్డి, అభినందనలు తెలిపారు.ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు విద్యార్థుల తల్లితండ్రులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసారు.
ప్రభాకర్ రెడ్డి, నాగార్జున రావు, మునస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న కాళేశ్వర జలాలు

### కాల్వల వద్ద ఆనందం తో పరవశించిన హరీష్ రావు

సిద్దిపేట : చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు, కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరువాత మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖి చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించ గా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సన్ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర (ఓూఖ) కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాల న్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కెసిఆర్ గారి దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్ రావు గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీష్ రావు విమర్శించారు. రైతుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

## నేషనల్ సమ్మేట్ లో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు

# బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు

పాలేరు ఫిబ్రవరి 12(ప్రజా కలం న్యూస్)

హైదరాబాదులోని హెచ్ఐసీసీ నోవాటేల్ కన్వెన్షన్ హాల్లో జరిగిన 32 వ హెచ్ వై ఎస్ సి ఎ -2025 నేషనల్ సమ్మేట్ అండ్ అవార్డు కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కి బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు ప్రకటించారు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, చేతుల మీదుగా బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డుని కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్ మరియు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ అందుకున్నారు, ఈ కార్యక్రమం లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఐ టి )అఫ్ తెలంగాణ జయేష్ రంజన్, తెలంగాణ ఎస్ టీ పి ఐ డైరెక్టర్ కవిత,టాస్క్ సి ఈ ఓ శ్రీకాంత్ సిన్హా, హైసా ప్రెసిడెంట్ ప్రశాంత్ నాందేళ్ళ పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్, మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మైక్రో చిప్ టెక్నాలజీ, రోబోటిక్స్, డేటా సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్ అనే అంశాలపై విద్యార్థులచే తయారు చేయించిన ఇన్నోవేషన్ కి ఈ అవార్డు ప్రకటించారు అని, ఈ అవార్డు అందుకున్న తెలంగాణలోని ఏకైక ఇంజనీరింగ్ కళాశాల శ్రీ చైతన్య అని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో ఏర్పాటుచేసిన టెక్నికల్ క్లబ్ ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులు వారి ఇన్నోవేషన్స్ అభివృద్ధి చేస్తున్నారని, శ్రీ చైతన్య విద్యార్థుల అధ్యాపకులు రూపొందించిన ఇన్నోవేషన్స్ లో ఒకటి అయిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విత్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్ అనే అంశం పై అవార్డు ప్రకటించారని తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులను ఒక చదువులోనే కాకుండా పరిశోధన రంగంపై ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త టెక్నాలజీ పై వారికి ప్రముఖ



ఇండస్ట్రీ నిపుణులతో శిక్షణ అందిస్తున్నామని అది భవిష్యత్తులో ఎంటర్ప్రెన్యూర్ గా వారే సొంతగా కంపెనీలు ఏర్పాటు చేసే విధంగా శ్రీ చైతన్య రూపొందించిన టెక్నీకల్ షెడ్యూల్ ద్వారా అందిస్తున్నాము అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడైతే సబ్జెక్టు తోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కలిగి ఉంటారో వారు మంచి అవకాశాలు ఉంటాయని, ప్రస్తుతం పరిశోధనా రంగం నూతన పోకడలతో కొనసాగుతుందని అందులో సమూలంగా వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు గమనిస్తూ తర్ఫీదు పొందాలని దానికి కావాల్సిన అన్ని రకాల శిక్షణ ల్యాబ్ లు మాకు కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న డీన్ డాక్టర్ వి సుదర్శన్ ని ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ ని కళాశాల మేనేజ్మెంట్ మరియు ప్రిన్సిపాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్.హరిప్రసాద్ డాక్టర్.చిరంజీవి,శ్రీ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ప్రిన్సిపల్స్, అభినందనలు తెలిపారు.

# జేఈఈ మెయిన్స్ -2025 ఫలితాలలో మోషన్ ప్రభంజనం



హనుమకొండ ఫిబ్రవరి 12 ప్రజా కలం ప్రతినిధి

దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ - 2025 (సెషన్ -1) లో మంగళవారం వెలువడిన ఫలితాలలో మోషన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగరవేసినట్లు మోషన్ విద్యాసంస్థల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ఫలితాలలో గుడి వంశీప్రియ 97.56, గుండబోయిన అశ్విత 95.88, కొండపాక ప్రహర్షిత 92.53, ముదుతనపల్లి సహస్ర 92.34, భూర్ణ వర్షిత 91.52, సామంతులు శ్రీనిధి 90.02 పర్సెంటైల్ సాధించి మోషన్ కీర్తి ప్రతిష్టలు జాతీయస్థాయిలో నిలబెట్టడం జరిగిందని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా విద్యార్థులు తీర్చిదిద్దామని ఆశభావం వ్యక్తం చేశారు.

# బీరు బాటిల్పై రూ.10 వడ్డన..



హైదరాబాద్ : ఫిబ్రవరిలోనే ఎండలు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకుపైగా నమోదువుతున్నాయి. విద్యుత్ వినియోగంపెరిగింది. ఇలాంటి తరుణంలో మందు బాబులు చల్లటి బీర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనె రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు షాక్ ఇచ్చాయి. మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.వాతావరణంలో మార్పులతో ఈసారి ఫిబ్రవరిలోనే భానుడు భగ్గుమంటున్నాడు. వేడి, ఉక్కపోత పెరుగుతోంది. దీంతో ఫ్యాన్లు, కూలర్ల వినియోగం పెరిగింది. ఈ తరుణంలో శీతల పానీయాల అమ్మకాలూ ఊపందుకున్నాయి. ఇక మందుబాబులు చల్లని బీర్లు కోరుకుంటున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలుమందు బాబులకు షాక్ ఇచ్చాయి. ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఏపీలో రూ.99 అమ్మే బ్రాండ్, బీరు మినహా మిగతా అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలను పెంచింది ఎక్సైజ్ శాఖ, విదేశీ తయారీ మద్యం, విదేశీ మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ విధించనుంది. రిటైల్ విక్రాయాల మార్జిన్ను ఇటీవల 14.5 శాతం నుంచి 20 శాతానికి పెంచిన ప్రభుత్వం తాజాగా మళ్లీ పెంచింది.తాజాగా ఏపీలో మద్యం ధరలు ప్రతీ బాటిల్ఫై రూ.10 పెంచినట్లు ఎక్సైజ్ శాఖమిషనర్ నిశాంత్కుమార్తెలిపారు. ధర రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు జరుగుతున్న అసత్య ప్రచారం నమ్మొద్దని కోరారు.బ్రాండ్, సైజ్తో సంబంధం లేకుండా ప్రతీ బాటిల్పై రూ.10 పెంచినట్లు పేర్కొన్నారు. రూ.99 లిక్కర్, బీర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని వెల్లడించారు. కొత్త ధరలను మద్యం షాపులన్నీ ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ పెంపు నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు.ఇక తెలంగాణలో బీర్ల ధరలు పెంచుతూ ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ధరలు పెంచాలని తయారీ కంపెనీలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. అయితే గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏడాదిగా వాయిదా వేస్తూ వచ్చాయి. చివరకు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. బీర్లపై 15 శాతం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మంగళవారం(ఫిబ్రవరి 11)నుంచే అమలులోకి వస్తాయి. జస్టిస్ జైస్వాల్ కమిటీ సిఫారసుల మేరకు ధరలు పెంచారు. దీంతో రేపటి నుంచి అన్ని బ్రాండ్ల బీర్ల ధరలు 15 శాతం పెరగనున్నాయి.

## తెలుగు రాష్ట్రాల నుంచి రాఘవ్కు నిధులు

హైదరాబాద్: మ్యూజిక్ టీచర్గా కెరీర్ మొదలుపెట్టిన వీరరాఘవ రెడ్డి ఒక పద్ధతి ప్రకారం తన ప్లాన్ అమలు చేసేందుకు ప్రైవేట్ ఆర్మీని రెడీ చేసుకున్నాడు.. కోసలేంద్ర ట్రస్ట్ పేరుతో రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసి మొదటి స్లాట్లో 5 వేల మందిని రిక్రూట్ చేసుకోవాలని టార్గెట్గా పెట్టుకున్నాడు. 20 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవాళ్లను రిక్రూట్ చేసుకుంటున్నాడు. కనీసం 5 కిలోమీటర్లు నడిచే శక్తి ఉండి తాను చెప్పించి చెప్పినట్టు చెస్తే చాలు.. అలాంటి వాళ్లకు జీతాలిచ్చి తన వెంట తిప్పుకుంటున్నాడు.రామరాజ్యంలో చేరిన వారికి ప్రతి నెల 20 వేల జీతంతో పాటు వసతి కల్పిస్తామని హామీ ఇస్తున్నాడు ఈ వీర రాఘవరెడ్డి. 350 రూపాయల రుసుముతో గత ఏడాది సెప్టెంబర్ 1నుంచి డిసెంబర్ 31వరకు కొన్ని రిజిస్ట్రేషన్లు కూడా చేశారు.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకు రామరాజ్యం ఆర్మీకి 1 లక్ష 20వేల 599 రూపాయలు విరాళంగా వచ్చాయి. ఐతే.. అంతకు కొన్ని రెట్లు మొత్తం దందాలతో లాక్కున్నట్టుగా అనుమానిస్తున్నారు.

అందుకు పూర్తి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. అఖీఖఅ సెక్షన్ 340ని న్యాయ వ్యవస్థలోని కొందరు నిర్లక్ష్యం చేశారని.. దీని ద్వారా ఆలయాలకు చెందిన లక్షల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయని రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసిన వీర రాఘవరెడ్డి వాదనగా ఉంది.

## త్రో బాల్ గేమ్ లో సిల్వర్ మెడల్ సాధించిన కోనా లిఖిత




మధిర ఫిబ్రవరి 12( ప్రజా కలం ప్రతినిధి)

మధిర పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో నిర్వహించిన ఆటల పోటీలలో ఐదవ తరగతి చెందిన కోనా లిఖిత ఉత్తమ ప్రతిభ కనబరిచి త్రో బాల్ గేమ్ లో విజయం సాధించినందుకు సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్ హెచ్. ఎమ్ ప్రధానోపాధ్యాయురాలు - ఆన్ బేబి సిల్వర్ మెడల్ తో కోనా లిఖిత సత్కరించారు. ఈ సందర్భంగా కోనా లిఖిత తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూ విద్యార్థిని విద్యార్థులను అన్ని రంగాలలో ముందుండేలా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ చైర్మన్ కోన నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు కర్లపూడి వాసు, గీతా మందిరం అధ్యక్షులు గొండెల సూర్యప్రకాష్, తెలుగు ప్రభ రిపోర్టర్ వేముల నవీన్ కుమార్ తదితరులు కోనా లిఖిత కు అభినందనలు తెలియజేశారు.

## అందరికి అందుబాటులోకి వైద్యం

### - ఎమ్మెల్యేలు నాయిని,కే ఆర్ నాగరాజు



హనుమకొండ ఫిబ్రవరి 12 ప్రజా కలం ప్రతినిధి : హనుమకొండ భీమారం 53 వ డివిజన్, ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన యశస్వి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు,డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో అందరికి అందుబాటులో ఉండే వైద్య సౌకర్యాన్ని కలిపించడం అభినందనీయమని వారు కొనియాడారు.ఆసుపత్రి నిర్వాహకులు డా.జి. చైతన్య,డాక్టర్ పృథ్వి మాట్లాడుతూ ప్రధానంగా గైనిక్ సమస్యలతో బాధపడే వారికి గైనిక్ సర్జరీ,అనేస్తేసియా కాస్మోటిక్ గైనిక్ లాంటి వైద్య సదుపాయాలు కలిపించడం జరిగిందన్నారు. ల్యాప్రోస్కోప్ ద్వారా అపెండెక్స్,నరాల వాపులు తదితర వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు.తమ ఆసుపత్రి వైద్య సేవలను నగర ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంజీ సునీల్ కుమార్,స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..



హనుమకొండ ఫిబ్రవరి 12 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలో ఇటీవలే మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు తోర్నే శంకర్ రావు,నెమరుగొమ్ముల లక్ష్మణ్ రావు కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు.అనంతరం వారిరువురి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులు గమ్యం వైపు దూసుకెళ్లాలి..

### - తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

హనుమకొండ ఫిబ్రవరి 12 ప్రజా కలం ప్రతినిధి

విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లి తల్లిదండ్రుల ఆశ యాలను నెరవేర్చాలని అన్నారు.హనుమకొండ భీమారంలో జగతి గార్డెన్ లో విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్వాన్ కళాశాల డైరెక్టర్లు బందు వెంకట్,మహిపాల్ రెడ్డి, ఎం జగదీష్ మాట్లాడుతూ విద్వాన్ కళాశాల 21 సంవత్సరాలుగా విద్వాన్ జూనియర్ కళాశాల నిర్విరామంగా విద్యార్థుల విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలపడం కోసం ఐఐటి మెడిసిన్ ర్యాంకులు సాధిస్తూ విజయం పరంపర సాగుతుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణను సామాజిక బాధ్యతను దేశభక్తిని పెంపొందించి సమాజంలో ఉన్నతమైనటువంటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.నీ గ మ్యం ఎంత ఎత్తులో ఉన్నప్పటికీ దానిని చేరుకునే మార్గం మాత్రం నీ కాళ్ల క్రిందనే మొదలవుతుదని దానికి అనుగుణంగా మననడవడిక మార్చుకుంటూ బంగారు భవిష్యత్తు ఏర్పరచుకోవాలని తెలిపారు.ప్రస్తుత కాలంలో వి ద్యార్థులు అన్నిరంగాల్లో ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




माघमासमिमं पुण्यं स्नाम्यहं देव माधव:
డివైన్ - గ్రాండ్ -డిజిటల్
ఐక్యత యొక్క మహాకుంభ్
మహాకుంభ్ 2025 ప్రయాగ్‌రాజ్
మాఘ
పూర్ణిమ
పవిత్ర స్నానం
మహాకుంభ్ యొక్క సందేశం
ఐకమత్యంతో కూడిన ఒకే దేశం
మహాకుంభ్ 2025 ప్రయాగ్‌రాజ్
13 జనవరి - 26 ఫిబ్రవరి
Kumbh Administration
Hotel and Food
Scan to Chat
Send 'Hi' to Kumbh Sah'Al'yak No:
రానున్న స్నాన్ తేది
మహాశివరాత్రి - 26 ఫిబ్రవరి 2025
మహాకుంభ్ హెల్ప్‌లైన్స్
1920 Mahakumbh Mela Helpline
112 Emergency Service
1010 Food and Civil Supplies Helpline
102,108 Ambulance Service
18004199139 Railway Helpline
mahakumbh_25/ upmahakumbh MahaKumbh_2025 https://kumbh.gov.in/

# అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలి

## ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని వారి నివాసం వద్ద కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం నాడు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్ దేవరపల్లి డివిజన్లో మైలార్ దేవరపల్లి నుంచి దుర్గా నగర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం కు ఆరంగర్ దగ్గర రెండు ఆర్ యు బి ల నిర్మాణానికి గత ప్రభుత్వం 259 కోట్ల కోట్లతో ఈ రెండు పనులు మంజూరు చేసింది కానీ నిధులు విడుదల చేయలేదు.

మైలార్దేవరపల్లి నుంచి దుర్గా నగర్ వరకు ప్రయాణించే వాహనదారులు మైలార్దేవపల్లి నివాసులు తీవ్ర ట్రాఫిక్ తో ఇక్కట్లు పడుతున్నారని ట్రాఫిక్ సమస్య చాలా జటిలంగా ఉందని, పారచారులు రోడ్డు దాటుట కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని ఉన్న కొద్ది దూరంలోనే ప్రయాణం అర్ధగంట సమయం పడుతుందని అన్నారు. సమస్య తీవ్రతను తమ దృష్టిలో ఉంచుకొని నిధుల విడుదల తొందరగా చేయగలరని సీఎం ని కోరినట్లు చెప్పారు. సీఎం సానుకూలంగా స్పందించారని త్వరలో నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఎంపిఓ పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్ కు ఫిర్యాదు

**-చౌదర్ గూడ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్**

**-అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ**

**-అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలి**



**శంషాబాద్, ఫిబ్రవరి 12, (ప్రజా కలం)**

శంషాబాద్ మండల పంచాయతీ కార్యదర్శి, చౌదర్ గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై ఆ గ్రామ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కె. నారాయణరెడ్డి కి లిఖిత పూర్వక ఫిర్యాదు చేయడం జరిగిందని చౌదర్ గూడ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కారణంగా వాటిని ఆపాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ కు ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోలేదు. దీంతో మండల పంచాయతీ కార్యదర్శి ఎంపిఓ కి ఫిర్యాదు చేసిన ఫిర్యాదును బుట్ట దాఖలు చేసింది. దీంతో ఆయన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పాలన కొనసాగిన కాలం కన్నా అధికారుల పాలనలో సంవత్సర కాలంగా అక్రమ నిర్మాణాలు గ్రామ రెవెన్యూ పరిధిలో విచ్చలవిడిగా పెరిగాయని తెలిపారు.

ఈ అక్రమ నిర్మాణాల వల్ల మంచినీటి చెరువులు, కాలువలు కలుషితం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అక్రమ నిర్మాణదారుల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతూ అభివృద్ధికి పేరుతో గ్రామాన్ని ప్రజలను ఎంపీవో, కార్యదర్శి తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వారు అవినీతికి పాల్పడకపోతే 111 జీవో పరిధిలో ఉన్న చౌదర్ గూడ లో ఇన్ని నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. అనుమతి లేని నిర్మాణాలు ఆపమంటే రాజకీయ నాయకుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారని తెలిపారు. నాయకులు చెబితే చర్యలు తీసుకోరా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు వెంటనే ఆపించాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మరింత ముందుకు వెళ్లి చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అన్నారు.

# వైభవంగా శ్రీశ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న కందుకూర్ మండల్ ఎంపీడీఓ సరిత గ్రామ పెద్దలు పాండు రంగారెడ్డి దామోదర్

కందుకూరు, ఫిబ్రవరి 12, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరి నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం పులిమామిడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం నాడు వైభవంగా శ్రీశ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవం కార్యక్రమంలో కందుకూరు మండలం ఎంపీడీవో సరిత, ఆలయ పురోహితులు భాస్కర్ పంతులు,విలేజ్ సెక్రటరీ పనుగంటి రాజు గౌడ్, పాండు రంగారెడ్డి, దామోదర్ గౌడ్,పాపగాళ్ల రవీందర్,పాపగాళ్ల వెంకటేష్, మహేందర్ రెడ్డి,పాపగాళ్ల మహేష్, యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బ్యాంకుల్లో అన్ క్లెయిమ్డ్ మనీ 78 వేల కోట్లు



ముంబై : దేశంలోని వివిధ బ్యాంకుల వద్ద వేల కోట్ల రూపాయలు నిరుపయోగంగా ఉంది. అంటే ఈ డబ్బుకు హక్కుదారుడు లేడు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో అత్యధికంగా క్లెయిమ్ చేయని డబ్బు నిల్వలు పేరుకుపోయాయి. దీంతో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విషయంలో ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, తద్వారా ఖాతాదారులను గుర్తించి, క్లెమ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. భారత ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరు తీసుకుని చేయని ఒకవేళ కోట్ల డబ్బును క్లెమ్ చేసుకోమంటూ పిలుపునిచ్చింది. భారత పౌరులు ఈ డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది.అసలు ఏంటి ఈ అన్ క్లెయిమ్డ్ మనీ చాలామంది ఫిక్స్డ్ డిపాజిట్లు చేసి ఆది క్లెమ్ చేయకుండానే చనిపోతారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ ఫిక్స్డ్ డిపాజిట్ల విషయం కొన్నిసార్లు తెలియకుండా ఉంటుంది. ఇక కొంతమంది రకరకాలుగా బ్యాంకుల్లో స్కీముల రూపంలో డబ్బులు కట్టి మధ్యలో వదిలేస్తారు. ఇంకా కొంతమంది బ్యాంక్ అకౌంట్లు క్లోజ్ చేయకుండా అలాగే వదిలేస్తారు. కానీ అందులో ఎంతో కొంత నగదు ఉండి ఉంటుంది. ఉద్యోగాలు చేసేవారైతే కంపెనీ మారినప్పుడల్లా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పాత బ్యాంక్ అకౌంట్ కి ఎంతో కొంత డిపాజిట్ చెల్లించి ఉంటారు. కానీ సరైన పద్ధతిలో బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేయని కారణంగా ఆ డిపాజిట్ అక్కడే ఉండిపోతుంది. ఇంకొంతమంది బ్యాంకులో లాకర్లు తీసుకొని దానికి ఫిక్స్ డిపాజిట్ చేసి అలాగే మర్చిపోతారు. ఇలా చాలా రకాలుగా ప్రజల డబ్బు బ్యాంకుల్లో 78 వేల కోట్ల రూపాయలు ఉండిపోయాయి. తాజాగా ఈ సొమ్మునంత లెక్కకట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బుకు సంబంధించిన యజమానుల వివరాలను అధికారిక వెబ్సైట్లో పొందుపరిచింది.వివిధ బ్యాంకుల్లో జమ చేసిన ఈ అన్క్లెయిమ్ చేయని మొత్తం సంవత్సరం తర్వాత సంవత్సరం పెరుగుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ.39,264 కోట్లు ఉంటే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.48,262 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ఇది కాస్తా 78 వేల కోట్ల రూపాయలు చేరింది. తన ప్రచారం కింద, బ్యాంకుల్లో గరిష్ట మొత్తంలో డబ్బు జమ అయ్యే ఎనిమిది రాష్ట్రాలపై రిజర్వ్ బ్యాంక్ ఫోకస్ పెట్టింది. కేంద్ర బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం, క్లెయిమ్ చేయని డబ్బులో ఎక్కువ భాగం తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్లోని బ్యాంకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే క్లైయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.సింపుల్గా కింద ఉన్న ఆర్బీఐ వెబ్సైట్ లింక్ను క్లిక్ చేస్తే మీకు విషయం సగం అర్థమవుతుంది. వెబ్సైట్ లో మీ మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పాన్ నెంబర్ ఇచ్చి మీకు సంబంధించిన డబ్బులేమైనా బ్యాంకుల్లో ఉండిపోయాయని చెక్ చేసుకునే అవకాశం ఉంది. మీ డబ్బులు మాత్రమే కాదు మీ తాతలు, ముత్తాతలు ఎవరైనా ఫిక్స్డ్ డిపాజిట్లు చేసి మీకు తెలియకుండా అలాగే బ్యాంకుల్లో మీ డబ్బు ములుగుతుందేమో కూడా చూసుకోవచ్చు.అప్పట్లో తాతలకు, ముత్తాతలకు పాన్ కార్డు లేదు కదా అనే అనుమానం మీకు రావచ్చు. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ కార్డుతో పాటు, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్ నెంబర్ ఇలా ఏదో ఒక ఆధారం ద్వారా ఆ వ్యక్తి డిపాజిట్లకు సంబంధించిన వివరాలను ఇస్తుంది. అయితే ఇది కేవలం బ్యాంకుల్లో బ్లాక్ అయిన అన్ క్లెయిమ్డ్ మనీ గురించి మాత్రమే వర్తిస్తుంది.

# ఎవరీ రాఘవ రెడ్డి?



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి గాంచిన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్పై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరానికి చెందిన వీరరాఘవరెడ్డి తాను స్థాపించిన రామరాజ్యం సంస్థలో సభ్యులను చేర్పించాలని, తమకు ఆర్థిక సాయం చేయాలని రంగరాజన్ను డిమాండ్ చేయగా, దానికి ఆయన నిరాకరించారు. దీంతో వీరరాఘవరెడ్డి తదితరులు రంగరాజన్పై దాడి చేశారు.ఈ ఘటనలో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు చెప్పారు. ప్రధాన నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకొన్నా మని, అరెస్ట్ అయిన వారిలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారిని గుర్తించామన్నారు.తాము స్థాపించిన రామ రాజ్యంలో సభ్యుల్ని చేర్పించడంతో పాటు తమకు ఆర్థిక సాయం అందించాలని పలుమార్లు వీరరాఘవరెడ్డి రంగరాజన్ను సంప్రదించగా ఆయన నిరాకరించడంతో దాడికి పాల్పడినట్లు డీసీపీ పేర్కొన్నారు. దాడి ఘటనలో పోలీసులు మొత్తం 22 మందిని గుర్తించారు. 17 మంది నిందితుల ఆచూకీ తెలిసినట్లు అందులో తెలంగాణకు చెందిన ఏడుగురు, ఏపీకి చెందిన 17 మంది ఉన్నారని చెప్పారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు.ఏపీకి చెందిన వీరరాఘవరెడ్డి 2022లో రామరాజ్యం స్థాపించారు. తాను స్థాపించిన రామరాజ్యం సంస్థను బలోపేతం చేసేందుకు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. రామరాజ్యంలో చేరిన వారికి కొన్ని నియమ నిబంధనలు కూడా పెట్టారు. ఇందులో చేరిన వారికి నెలవారీగా రూ.20వేల జీతం ఇస్తానని సభ్యులకు వివరించి వారికి నియమనిబంధనల గురించి వివరించారు.ఇటీవల తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించి రామ రాజ్యం విధివిధానాల గురించి సభ్యులకు హితబోధ చేశారు. ప్రత్యేకంగా రామరాజ్యంలో చేరిన వారికి డ్రెస్కోడ్ ఉండాలని ఈ నెల 6వ తేదీన యాప్రాల్ రామరాజ్యం సభ్యులంతా సమావేశమయ్యారు. రామరాజ్యం సభ్యులంతా బ్యానర్ను పెట్టుకొని ఫొటోలు, వీడియోలు దిగి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకున్నారు.ఈ నెల 7వ తేదీన రామ రాజ్యం సభ్యులంతా వీరరాఘవరెడ్డి నాయకత్వంలో 25 మంది బృందం ప్రత్యేకంగా నల్లదుస్తులు ధరించి చిలుకూరు ఆలయ సమీపంలో అర్చకుడు రంగరాజన్ నివాసానికి చేరుకొని ఆయనపై దాడికి పాల్పడ్డారు. గత కొంత కాలంగా వీరరాఘవరెడ్డి మణికొండలో నివాసం ఉంటున్నట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం రంగరాజన్ ఇంటికి వెళ్లిన వీరరాఘవరెడ్డి తదిత రులు ఆలయ బాధ్యతలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానికి రంగరాజన్ నిరాకరించడంతో దాడికి దిగారు. దాడిని అడ్డుకో బోయిన రంగరాజన్ కుమారుడిని సైతం కొట్టారు. తాము ఇక్ష్వాకు వంశస్థులమని, ఆలయ పరిధిలో ఈ గోత్రం ఉన్నవారిని, శాస్త్రం నేర్చేవారిని ఎందుకు గుర్తించడం లేదని రంగరాజన్ను ప్రశ్నించారు.ఊరికే కోర్టు లో కేసులు వేస్తే ఏం లాభమని, తాము చెప్పినట్టు వినాలన్నారు. ఉగాది వరకు టైం ఇస్తున్నామని, రామరాజ్య స్థాపనకు సహకరించకపోతే తాము రామని, వచ్చేవారు వచ్చి పనిచేసుకుని వెళ్తారని హెచ్చరించారు. 2040 నాటికి రామరాజ్యం ఏర్పాటు చేస్తానని వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం' పేరిట ఓ ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేశాడు. అదే పేరుతో వెబ్సైట్ సైతం ప్రారంభించాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాలు తిరుగుతూ రామరాజ్య స్థాపనపై ప్రచారం చేస్తున్నాడు. తనకు 5వేల మంది సైన్యం కావాలని ప్రకటన జారీ చేశాడు.భగవద్గీత వచ్చి ఉండాలని, ఐదు కిలోమీటర్లు నడవడం, రెండు కిలోమీటర్లు పరుగెత్తడం చేయగలగాలని నియమాలు పెట్టాడు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర సెటిలర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. జైహింద్, జై విశ్వమానవ వేదిక పేరుతో 2016లో ఓ గ్రూపును సైతం ఏర్పాటు చేశాడు.తర్వాత దాన్ని మూసివేసి గోరక్షణ పేరుతో కార్యక్రమాలు ప్రారంభించాడు. అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకునేందుకు సైన్యాన్ని వాడుకున్నాడు. 2015లో అబిడ్స్ పోలీస్ స్టేషన్లో వీరరాఘవరెడ్డిపై ఓ కేసు కూడా నమోదైంది.

# పట్టణాల నుంచి పల్లెలకు పాకిన డ్రగ్స్ కల్చర్



నిజామాబాద్ : జిల్లాలో విద్యార్థులే టార్గెట్ గా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే హై స్కూల్ విద్యార్థులతో పాటు కాలేజీ విద్యార్థులకు గంజాయిని పరిచయం చేస్తున్నారు. లేత ప్రాయంలోనే పిల్లలను ఈ విషపు అలవాట్లు తమకు బానిసలుగా మార్చేసుకుంటున్నాయి. కొందరు గంజాయి వ్యాపారులు మార్గమేదైనా సరే, అడ్డగోలుగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల వ్యాపారంలోకి దిగి సమాజాన్ని నాశనం చేస్తున్నారు.

**గంజాయి చాక్లెట్లు.. సిగరెట్లు..**

స్కూల్ విద్యార్థులనే టార్గెట్ గా చేసుకుని చీకటి వ్యాపారులు గంజాయిని మిక్స్ చేసి తయారు చేసిన చాక్లెట్లను, సిగరెట్లను కొందరు గంజాయి విక్రేతలు స్టూడెంట్స్ కు రహస్యంగా అమ్ముతున్నారు. చదువులో వెనకబడిన వారిని, రఫ్ అండ్ టఫ్ గా ఉండి, అప్పుడప్పుడు గుట్కాతింటూ మొరటుగా కనిపించే కొంతమంది స్కూల్ విద్యార్థులను గుర్తించి వారిని ముందుగా ఈ గంజాయిని అలవాటు చేసేందుకు సెలెక్ట్ చేసుకుంటున్నారు. వారితో స్నేహం పెంచుకుని మెల్లిగా వారికి మందును అలవాటు చేయడం, దావత్ లతో వారితో పాటు కూర్చోనివ్వడం చేస్తారు. తరువాత నెమ్మదిగా వారి ఎదుటే గంజాయిని స్టైల్ గా గంజాయిని పీలుస్తూ వారిలో ఆసక్తిని కలిగిస్తారు. వారి ఆసక్తిని గమనించాక కొద్దికొద్దిగా గంజాయిని వారికి అలవాటు చేస్తారు. ఇక అంతే కొద్దిరోజుల వరకు గంజాయిని ఫ్రీగా ఇచ్చి బాగా అలవాటయ్యాక డబ్బులుంటేనే ఇస్తామంటారు. దీని కోసం పిల్లలు ఇళ్లలో దొంగచాటుగా డబ్బులు తీసుకుని వచ్చి కొంటారు. కొద్ది రోజులు పోయాక మీకు గంజాయి ఫ్రీగా దొరకాలంటే మీలో కొందరికి అలవాటు చేయాలని, వారితో వ్యాపారం చేయాలని చిట్కాలు నేర్పుతారు. ఇలా ఈ అలవాటును పరిచయం చేసి వ్యసనంగా మార్చడమే కాకుండా వ్యాపారంలోకి కూడా దింపి పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు.

**యువకులను దందాలోకి దింపుతున్న వ్యాపారులు..**

చలాకీగా మాట్లాడి మాటలతో ఆకర్షించే లక్షణాలున్న 20 నుంచి 25 ఏళ్ల వయస్సులోపు యువకులను గంజాయి వ్యాపారులు ఈ దందాలో దింపుతున్నారు. తమకు నమ్మకంగా పనిచేస్తాడన్న నమ్మకమున్న కొందరిని కొద్ది నెలల పాటు గమనించి వ్యాపారులకు వారి మీద నమ్మకం కలగగానే ఈ దందాను వారికి పరిచయం చేసి వారికి వచ్చే లాభాలను వివరిస్తున్నారని తెలుస్తోంది. దందాలో దిగగానే టార్గెట్ లు ఫిక్స్ చేసి టార్గెట్ రీచ్ అయిన వారికి ఆకర్షణీయమైన ప్యాకేజీలతో కట్టిపడేస్తున్నారని సమాచారం. వీరు చేస్తున్న దందాను రహస్యంగా వీడియోలు తీసి, కస్టమర్లతో మాట్లాడుతున్న కాల్స్ ను రికార్డ్ చేసి వీరికి తెలియకుండానే దందా నిర్వహిస్తున్న ప్రధాన సూత్రధారులు తమ వద్ద భద్రంగా ఉంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా వీరి వ్యాపార సంబంధాలు చెడి దందాను వదిలి వెళతానన్నా, లేదంటే దందా గురించి పోలీసులకు, మీడియాకు సమాచారం ఇద్దామనే ఆలోచన చేసినా వీరి వద్ద భద్రపరుచుకున్న వీడియోలు, కాల్ రికార్డ్ లతో బ్లాక్ మెయిల్ చేసి తమ గుప్పిట్లోనే ఉంచుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒక్కసారి ఈ దందాలో చిక్కుకున్నా, అలవాటుకు గురైనా బయట పడటం చాలా కష్టమని ఈ దందా గురించి బాగా తెలిసిన కొందరు చెపుతున్నారు.

**మెదడు పై ప్రభావం చూపుతున్న గంజాయి మత్తు..**

ఎండు గంజాయి నింపిన సిగరెట్లను తాగే అలవాటు చేసుకున్న విద్యార్థులు చదువులో పూర్తిగా వెనకబాటుకు గురై చాలా మంది పరీక్షల్లో ఫెయిలై భవిష్యత్తును నాశనం చేసుకున్నట్లు తెలుస్తోంది. చాలా మంది సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు కూడా ఈ వ్యసనానికి బానిసలై జీవితాలు పాడు చేసుకున్న వారు ఉమ్మడి జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. గంజాయి, డ్రగ్స్ అలవాటున్న వారికి దీని ప్రభావం నేరుగా మెదడు పై చూపిస్తుందని, మత్తులోకి దిగాక తామేం చేస్తున్నామో, తమ హోదా, స్టేటస్, కుటుంబం, పరువు అన్నీ మరిచిపోయి ఓ ట్రాన్స్ లో ఉంటారని, వారేం చేస్తున్నారో వారికే తెలియని స్థితిలో దారుణాలు చేస్తారని నిపుణులు చెపుతున్నారు.

**నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో..**

డ్రగ్స్ కు బాగా బానిసైన నగరానికి చెందిన ఓ 30 ఏళ్ల గొప్పింటి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కొద్ది నెలల క్రితం ప్రైవేట్ హాస్పిటల్ లో హంగామా క్రియేట్ చేశారు. ఇన్ పేషెంట్ గా చికిత్స పొందుతున్న ఆయన హాస్పిటల్ లోని సీజర్ ను చేతిలో పట్టుకుని అందరినీ బెదిరిస్తూ, హాస్పిటల్ లోని అద్దాలు ధ్వంసం చేసి నడిరోడ్డుపైకి పరుగెత్తాడు. సుమారు గంటన్నర పాటు నడిరోడ్డుపైనే హాస్పిటల్ సిబ్బందికి, పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు చుక్కలు చూపించాడు. ఇలాగే బయటికి కనిపించని దృశ్యాలు ఎన్నో కుటుంబాల్లో వారికి కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయి. మానసిక ప్రశాంతతను దూరం చేస్తున్నాయి. నగరంలో గ్యాంగ్ వార్ లో కత్తులు దూసుకుంటున్న వారిలో కూడా చాలా మంది యువకులు ఈ గంజాయి అలవాటుకు బానిసలైన వారున్నారని, ఆ మత్తులోనే చిన్న పాటి గొడవలకు సైతం కత్తులతో దాడులు చేసుకుంటున్నారని, ఒకరినొకరు పొడుచుకునే స్థాయికి వెళుతున్నారని తెలుస్తోంది. గంజాయి నియంత్రణకు ఎక్సైజ్, పోలీస్, టాస్క్ ఫోర్స్ అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకా పూర్తి స్థాయిలో గంజాయి పై నియంత్రణ సాధించలేకపోతున్నారు. దీంతో గంజాయి స్మగ్లర్లు తమదైన శైలిలో వ్యాపారం కొనసాగిస్తుండటం సమాజానికి ప్రమాదకరంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బాధితులకు సాయం అందించండి

విజయవాడ : మధ్యప్రదేశ్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు తెలుగు యాత్రికులు మృతి చెందారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంగళవారం సెక్రటరీల సమావేశంలో పాల్గొన్న సమయంలో సీఎం చంద్రబాబుకు ఘటనపై అధికారులు సమాచారం ఇచ్చారు. ప్రమాదం జరిగి, హైదరాబాద్ వాసులు మృతిచెందడంతో చంద్రబాబు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన వాహనం నెంబర్ ఏపీ29 చి 1525 కావడంతో మినీ బస్సు ఏపీకి చెందినదిగా భావించారు. గాయపడిన వారిని సంప్రదించిన పోలీసులు వారిని హైదరాబాద్ వాసులుగా నిర్ధారించారు.తెలంగాణ లోని హైదరాబాద్ నుంచి ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు ఓ మినీ బస్సులో కొందరు భక్తులు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ నుంచి భక్తులు తిరిగి వస్తున్న సమయంలో వారు ప్రయాణిస్తున్న మినీ బస్సు ప్రమాదానికి గురైంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, అధికారులతో మాట్లాడి గాయపడిన వారికి అన్ని విధాలుగా సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏడుగురు చనిపోయారని అందిన వార్తపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ ప్రయాణికుల పరిస్థితి, వారికి అందుతున్న సాయంపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

**అసలేం జరిగిందంటే..** హైదరాబాద్ లోని నాచారానికి చెందిన కొందరు భక్తులు 144 ఏళ్లకు జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో ఏపీ వాసులు పుణ్యస్నానాలు ఆచరించారు. అక్కడి పూజలు చేసిన అనంతరం, పర్యాటక ప్రదేశాలు దర్శించుకుని తెలంగాణకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ జిల్లాలోని ఔఊ-30పై సిహోరా సమీపంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. భక్తులు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఓ ట్రక్కు ఢీకొట్టడంతో విషాదం నెలకొంది. ఈ ఘటనలో హైదరాబాద్కు చెందిన భక్తులు ఏడుగురు మృతిచెందగా, మరికొందరు గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందగానే జబల్పూర్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉన్నతాధికారులతో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ రోడ్డు ప్రమాదం వల్ల సిహోరా బైపాస్ వద్ద 10, 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో వేల వాహనాలు రోడ్డు మీద నిలిచిపోయాయి.

# ప్రజల దుఃఖ నివారణకు మార్గం తెల్పింది బౌద్ధమే

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 12:

బుధవారం ఉదయం జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం తిమ్మాపూర్లో గల ప్రఖ్యాత మోక్షనంద బుద్ద విహర్లో మాఘ పౌర్ణమి పురస్కరించుకొని బుద్ధుడి ధమ్మపదం ప్రవచనాలు సాగాయి. మోక్షనందా బుద్ద విహార్ చీఫ్, తెలుగు నెలకు చెందిన ప్రఖ్యాత బౌద్ధ



పండితులు భంతే ధమ్మరకి?త తనదైన సరళ భాషలో ధమ్మపదంలోని అనిత్యవాదం, దుఃఖం, అనాత్మ అనే బుద్ధుడి బోధనల్ని ఉపాసకులకు అర్థమయ్యేటట్లు చక్కగా వివరించారు. "అనిత్యం" అనగా సంసారంలో ఏది కూడా శాశ్వతమైంది కాదని, ఉదాహరణకు చెట్టుకు కాసే పూత, కాయ, పండుగా మారి చివరికి కాలగర్భంలో ఆ వస్తువు కల్సి పోతుంది. మానవ జీవితాలు కూడా అంతే. కావున అశాశ్వతమైన దానిని శాశ్వతం అనుకుంటే దుఃఖం సిద్ధిస్తుంది. దుఃఖానికి కారణం ఉంటుంది. కారణానికి మార్గం ఉంటుంది. అదే అష్టాంగ మార్గాన్ని భగవాన్ బుద్ధుడు సామాన్య ప్రజలకు అమూల్యమైన తత్వం తెలియజేశారని భంతే గారు విశ్లేషించారు. తదుపరి మాఘ పౌర్ణమి విశిష్టతను తెల్పారు. ఆరంభంలో బుద్ద వందనం అనంతరం పారాయణంలో భాగంగా జ్ఞానోదయ ప్రవచనం చేశారు. గత 4నెలల నుంచి ధమ్మపదం సాగుతుందన్నారు. భగవాన్ భక్తులు వడ్ల నాగేందర్ ద్వారా హాజరైన ఉపాసకులకు అన్నదానం జర్పబడింది. ఈ కార్యక్రమంలో వివిధ ఊర్ల నుంచి మంచి సంఖ్యలో బుద్ధిస్టులు హాజరయ్యారు.

# అజాగ్రత్త అతివేగంతో... హమాలి కార్మికుడు మృతి

సిద్దిపేట జిల్లా ఫిబ్రవరి 12.
ప్రజాకలం ప్రతినిధి

గుర్తుతెలియని వాహనం ఢీకొన సంఘటన స్థలంలోనే వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి ఫర్టిలైజర్ షాప్ శుభం వైన్స్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, రాయపోల్ పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం వీరానగర్ గ్రామానికి చెందిన జాలిగామ ఐలయ్య (35) వ్యవసాయం, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అంకిరెడ్డిపల్లి గ్రామంలోని హార్డ్వేర్ షాప్ లో సిమెంట్ లారీ లోడ్ ఖాళీ చేయడానికి దినసరి కూలీగా వెళ్లాడు. సిమెంట్ ఖాళీ చేసిన అనంతరం షాపు వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా అజాగ్రత్తగా అతివేగంగా తప్పుడు మార్గంలో నలుపు రంగు కారు వెనకాల నుంచి వచ్చి ఐలయ్యను బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఐలయ్య ఎక్కడికి అక్కడే మృతి చెందాడు. కాగా కారులో ఉన్న వ్యక్తి సంఘటన స్థలంలో కారు ఆపకుండా తప్పించుకొని కారుతో సహ పారిపోవడంతో ఏ వాహనం ఢీ కొట్టిందో



తెలియడం లేదు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మృతదేహాన్ని సంఘటన స్థలం నుంచి తరలించేది లేదని గజ్వేల్ - చేగుంట రోడ్డుపై బైఠాయించారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకున్న రాయపోల్ ఎస్సై రఘుపతి సిబ్బందితో ప్రమాదానికి కారణమైన వాహనాన్ని వెతికే పనిలో నిమగ్నమయ్యారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ధర్నా విరమించేది లేదని గ్రామస్తులు ఆందోళన ఉధృతం చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న తొగుట సిఐ షేక్ లతీఫ్ ప్రమాదానికి కారణమైన కారు యజమాని వివరాల కోసం విచారణ చేపట్టగా వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన గౌరయ్యగారి ప్రకాష్ గౌడ్ గా గుర్తించారు. వెంటనే అతనిపై కేసు నమోదు చేస్తామని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు ఐలయ్యకు భార్య ఎల్లవ్వ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. హమాలీ పనికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ఐలయ్య మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీరు మునీరవుతున్నారు.

# యువత స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలి - జీవీఆర్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 12, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ విలెజ్ లో సాదా కృష్ణ, సాదా రంజిత్ లు సౌమ్య సారీ రోలింగ్ అండ్ డ్రైవాష్ షాప్ ను ఏర్పాటు చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) షాప్ ను ప్రారంభించి వారికీ శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా జీవీఆర్ మాట్లాడుతూ కృష్ణ, రంజిత్ లను అభినందించి నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సుదర్శన్, సాదా దానయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వీరానగర్ గ్రామాన్ని సందర్శించిన రాయపోల్ ఎస్ఐ రఘుపతి

సిద్దిపేట జిల్లా ఫిబ్రవరి 12.
ప్రజాకలం ప్రతినిధి

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలి. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.

ఈ సందర్భంగా రాయపోల్ ఎస్ఐ రఘుపతి, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు



సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు.

గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు. ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోచి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంత్ గురు రవి దాస్ జయంతి వేడుకలు

గజ్వేల్:12 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో గురువారం మోచి సంఘం ఆధ్వర్యంలో మోచి కుల ఆరాధ్య దైవం అయినా శ్రీ సంత్ రవి దాస్ 648వ జయంతి సందర్బంగా పట్టణంలోని అంబేద్కర్



చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాల వ్యక్తి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోచి సంఘ అధ్యక్షుడు బైరి రవి మాట్లాడుతూ కులం మానవత్వానికి అడ్డుగోడలు కడుతుందని ఆనాడే హెచ్చరించిన తపస్వి అని,14వ శతాబ్దంలో హిందూ సమాజంలో కులం పేరుతో అసమానతలు, అంటరానితనం తీవ్రంగా ఉన్న రోజుల్లో తన భక్తిగీతాల ద్వారా, తన సాహిత్యాల ద్వారా ఎవరినైనా ప్రశ్నించవచ్చనే ధైర్యాన్ని ప్రజలలో నింపినటువంటి ఆధ్యాత్మికవేత్తల్లో ఒకరైన శ్రీ సంత్ సద్గురు రవిదాస్ మహారాజ్ మా మోచికుల గురువైనందుకు మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలయజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి సురేందర్ ఉపాధ్యక్షులు గడ్డమీద ఆనంద్ క్యాషియర్ సింది యాదగిరి, బైరి నరేందర్, సింది బాలేష్, గడ్డమీద వెంకటేష్, సింది రమేష్, సుధాకర్, ప్రసాద్, ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# గజ్వేల్ పట్టణంలో పట్టభద్రుల ఎన్నికల బిజెపి నాయకుల ప్రచారం..

గజ్వేల్:12 ఫిబ్రవరి
( ప్రజా కలం ప్రతినిధి )

ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డికి మద్దతుగా బుధవారం గజ్వేల్ పట్టణంలో గోదావరి అంజి రెడ్డి కోర్టు బార్ అసోసియేషన్, ఆర్మీ అకాడమీలో ప్రచారం నిర్వహించారు. వారి వెంట గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా ప్రజాసేవలో అందరి ఆదరాభిమానాలను సంపాదించారుతన వ్యాపారంలో భాగంగా వందల మందికి ఉపాధి కల్పించారు. పేద విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం,



స్కాలర్షిపులు అందించారు. ప్రభుత్వ బడులు, కళాశాలల్లో మౌలిక వసతుల కోసం విరాళాలు అందించారు. ఆయా ప్రభుత్వ బడుల్లో, కళాశాలల్లో ?60 లక్షల రూపాయల విలువైన ల్యాబ్స్ సౌకర్యం కల్పించారు. ఎస్ఆర్ ట్రస్ట్ స్థాపించి ఉచిత నీటి వసతి కల్పించారు. చాలా ప్రాంతాల్లో ఆర్ ఓ ప్లాంట్లను స్థాపించి 24 గంటలు ఉచితంగా నీటి పంపిణీ చేశారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రూ.40 లక్షలకు పైగా నష్ట పరిహారం అందజేశారు. ఆటో డ్రైవర్లకు, పేదలకు ఉచితంగా ఆరోగ్య బీమా సదుపాయం కల్పించారు.

సి.అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి. శాసనమండలిలో పట్టభద్రుల తరపున మాట్లాడే గొంతుకను నిలబెట్టండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, నీల చంద్రం, నాయిని సందీప్ కుమార్, తిరుపతి రెడ్డి, మంద వెంకట్, భాస్కర్ రెడ్డి, నరసింహాచారి, కొన్ని రాజశేఖర్ రెడ్డి, గణేష్, కుమార్ గౌడ్, భీం కుమార్, హరి కుమార్, దుబ్బకుంట భక్త మాల, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో దుబ్బాక ఆర్ఐ

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 12.

సిద్దిపేట జిల్లా దుబ్బాక రెవెన్యూ డివిజన్ దుబ్బాక ఎస్ఐ ఏసీబీ వలకు చిక్కారు. బుధవారం సాయంత్రం 6.50 గంటల ప్రాంతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం దుబ్బాక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నర్సింహారెడ్డి లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. "సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 257, 259, 266, 275, 287 2 2 8 నుండి కుంభం సుజాత పేరు మీద ఉన్న పట్టా భూమిని వారసత్వంగా పొందడం" అనే అధికారిక సహాయం పొందడం




కోసం ఫిర్యాదుదారు నుండి లక్ష రూపాయలు దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామం లక్ష్మీ టీ పాయింట్ వద్ద నిందితుడి వద్ద నుండి లంచం తీసుకుంటుండాగా ఏసీబీ అధికారులు చాకచక్యంగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. అందువల్ల నిందితుడిని అధికారులు అరెస్టు చేసి, హైదరాబాద్ నాంపల్లి ఏసిబీ కోర్టు, ముందు హాజరుచనున్నట్లు తెలిపారు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్-1064ని సంప్రదించాలని కోరారు. ఫిర్యాదుదారు బాధితుడి పేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో

# యువత పోటీ చేయాలి

## విద్యార్థి నాయకుడు తిక్కల మణి కుమార్ ముదిరాజ్

కందుకూరు, ఫిబ్రవరి 12, (ప్రజా కలం)

రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో యువత ముందుకు వచ్చి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని విద్యార్థి నాయకుడు తిక్కల మణికుమార్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రావాలని. యువత అంతా కూడా స్థానికంగా ఎదగాలి అప్పుడే సరైన గుర్తింపు ఉంటుంది అన్నారు. యువత అంతా కూడా ఈ దేశానికి చాలా అవసరం యువత ఆలోచనలు విధి విధానాలు ఒక దేశానికి అవసరం కనుక గ్రామపంచాయతీ నుంచి విధివిధానాలను మారుస్తూ దేశ భవిష్యత్తుకు బాటలు వేస్తారని వివేకానంద స్ఫూర్తితో భగత్ సింగ్ పూర్తి తో యువత అంతా కూడా ముందుకు వచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములై దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు కాబట్టి అందరూ యువత కూడా పోటీ చేయాలన్నారు. యువత యొక్క ఆలోచన విధానాలను అమలుపరుస్తూ స్థానిక ఎన్నికల్లో అందరూ పోటీ చేసి యువత సత్తా చాటాలన్నారు.





# కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేకానంద పరికి చెరువును పరిరక్షించండి

## :సిపిఐ నియోకవర్గ కార్యదర్శి ఉమామహేష్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కెపి. వివేకానంద నిన్న (మంగళవారం) నిజాంపేట్ పరిధిలోని తుర్కా చెరువు, శ్రీరామ్ కుంట చెరువును సందర్శించి ఆ చెరువులను కాపాడాలని అధికారులను, స్థానిక నాయకులను కోరాడన్ని సిపిఐగా ధన్యవాదములు తెలియచేస్తున్నామని అదే విధంగా నియోజకవర్గం పరిధిలోని ఇతర చెరువులను కాపాడాలని అధికారులను అదేశించాలని సిపిఐ నియోకవర్గ కార్యదర్శి ఉమామహేష్ కోరారు. ముఖ్యంగా జగద్గిరిగుట్ట, గాజులరామారం పరిధిలో 65 ఎకరలో విస్తరించిన పరికి చెరువు గత బిఆర్ఎస్ హయాంలో సగం కబ్జా కాగా నేడు మిగిలి ఉన్న సగం కబ్జాకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. శాసనసభ్యులుగా పరికి చెరువును కూడా రక్షించే బాధ్యత మీ పై ఉందని కావున వెంటనే పరికి చెరువును సందర్శించి పరిరక్షించడానికి పని చెయ్యాలని నేడు షాపురం నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరికి చెరువును సందర్శించి అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కబ్జాలను ఆపుతామని, చెరువును కాపాడుతామని, కబ్జాదారులను శిక్షిస్తామని చెప్పినప్పటికి కబ్జాదారులు ఎలాంటి భయం లేకుండా పట్టపగలే కబ్జాచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆ ఫోటోలను హైడ్రా అధికారులకు పంపినప్పటికి ఎలాంటి చర్య తీసుకోకపోవడం అన్యాయమని, చెరువును కాపాడుకోవడానికి సిపిఐ తరపున నిత్యం పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు స్వామి, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు జగన్నాధులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులందరూ ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి:కేయం ప్రతాప్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 128 చింతల్ డివిజన్,131 కుత్బుల్లాపూర్ డివిజన్,132 జీడిమెట్ల డివిజన్, ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా జూలూరి విజయకుమార్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వారి కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెయం.ప్రతాప్ ని, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ని మర్యాదపూర్వ కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా నూతన కమిటీ వారికి ఆయన శుభాకాంక్షలను తెలిపారు. ఆర్యవైశ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజు గుప్తా, కోశాధికారి ఇల్లందు కృష్ణ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షులు గోపారపు శ్రీనివాస్, జూలూరి వీరేందర్ గుప్తా, నారాయణ ప్రసాద్ గుప్తా, గౌరవ అధ్యక్షులు గోపారపు మురళి గుప్తా, గౌరవ సలహాదారులు శివశంకర్ గుప్తా, సంయుక్త కార్యదర్శి సిద్ధిరాములు, సభ్యులు రాజయ్య, భద్రయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడిగా భీమిడి జైపాల్ రెడ్డి

శామీర్ పేట / ఫిబ్రవరి 12 ( ప్రజా కలం ప్రతినిధి ):

మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టీ ఏ) సభ్యుడిగా భీమిడి జైపాల్ రెడ్డి ని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయంజాల్ కు చెందిన భీమిడి జైపాల్ రెడ్డిని నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టీ ఏ) ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బుధవారం జైపాల్ నివాసానికి విచ్చేసి ఉత్తర్వుల కాపీని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి సేవ చేసిన వారిని అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని చెప్పారు. తనకి పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మేడ్చల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ లతో పాటు పలువురు నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే నియామక పత్రం అందుకున్న జైపాల్ రెడ్డిని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అండగా ఉంటా.. అధైర్యపడొద్దు

## : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, ఫిబ్రవరి 12(ప్రజా కలం ప్రతినిధి)

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ నేను అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మండల గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటినుండి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వచ్చిన మార్పుల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడతల వారీగా లబ్ధిదారులకు అందజేస్తుందని, రైతు భరోసా, రైతు బీమా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలని అన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి తీరాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి , నాయకులు ఎలుగల రాజయ్య, కొమ్మిరి శెట్టి నర్సింలు, శుంకరి సెట్టయ్య, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ ,రాజారాం నాయక్, దేవరుప్పల ఐలయ్య, రామ గొని వెంకటేష్, సోమోల వెంకటేష్, బాలు యాదవ్, ఎరుకల వెంకటేష్ గౌడ్ ,నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఉప్పర్ పల్లి శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం

శామీర్ పేట / ఫిబ్రవరి 12 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# పాలెంలో సద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి జయంతికి నీరాజనం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 12:

జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో పంచ విశ్వ బ్రాహ్మణ సంఘం (కమ్మరి, వడ్రంగి, కంచరి, కాశీ, కంసాలి) ఆధ్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సత్రం ఘనంగా నిర్వహించారు. బుధవారం పాలెం వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రణగంలో దైవభక్తితో ఉల్లాసంగా జరిగింది. సంఘం అధ్యక్షులు తొగిటి వినోద్ మాట్లాడుతూ తాము గత 24ఏండ్ల నుంచి ఉత్సవం



జరుపుతున్నామని తెల్పారు. ఊరిలోని సబ్బండ వర్ణాల ప్రజలు వచ్చి ఆశీస్సులు పొందుతున్నరన్నారు. ఈ సందర్భంగా ముంబై నుంచి విచ్చేసిన ఉద్యమ జర్నలిస్ట్ మూలనివాసి మాలజీ మాట్లాడుతూ వీరబ్రహ్మం గారు సమాజంలో సకల జనుల శ్రేయస్సు కోరిన మహనీయులని, ఆయన గొప్ప రచయిత, ఆలోచనాపరులు, దార్శనికులు, ధనిక పేదల మధ్య వైమస్యలు ఉండకూడదని, దేవుని దృష్టిలో అందరు సమానమే అని చెప్పిన గొప్ప సమతవాదియని కొనియాడారు. దైవికంగానే కాకుండా ఆయన ప్రతిపాదించిన సామాజిక కార్యాలను అనుసరించాలని ఎం.మాలజీ ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఇందులో సంఘం పదాదికారులు తోగిటి శ్రీనివాస్, మాసాల భూమేశ్వర్, మురళీ, గద్దె గంగాధర్, లోంకోజీ ప్రభాకర్, గద్దె శ్రీనివాస్, కిషన్, నారాయణ, ముత్యం, దేవన్న, టి.వెంకటరమణ, టీ. అరుణ్, శ్రీకాంత్ వీరికి తోడుగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లూరి రాజారాం, అంబేడ్కరైట్ నాయకులు ఉమేష్ మహారాజ్, జాంబావ చమార్, కట్కే రవీందర్, రామచందర్ నాయి, గన్నారపు శంకర్ ఉన్నారు. రుచికరమైన భోజనాన్ని ఊరి ప్రజలు ఆస్వాదించారు.





# పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

## -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి జనవరి 12,( ప్రజా కలం ప్రతినిధి)**

ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా తన వంతు కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు .మండల పరిధిలోని అంతమ్మ గూడెం ,భీమనపల్లి, కనుముక్కుల, దోతి గూడెం, గ్రామాల్లో పర్యటించారు .ఈ సందర్భంగా గ్రామస్తులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తీరు చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనవసర దుష్ప్రచారం చేస్తున్నాయి ఆరోపించారు రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం ,తడక వెంకటేశం ,తడక రమేష్ ,గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి ,మన్నె వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవము అవార్డు అందుకున్న కంకణాల రాజేశ్వర్

## ప్రముఖ కవి కంకణాలను సన్మానించిన నిర్మల్ ఎమ్మెల్యే



**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి12:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాద్ కు చెందిన తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కళలు, సాహిత్యం, సంస్కృతి, కవులు, కళాకారుల సమ్మేళనం (ఆట,పాట, మాట, ధూం ధాం) కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వరకు కొనసాగింది.

కళా సంస్థ ఆహ్వానం మేరకు ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ ఈ సమ్మేళనంలో పాల్గొని "జీవితం" అనే కవితా శీర్షికన కవితా పఠనం చేసి అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి (భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత) కంకణాల రాజేశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక కళామండలి రాష్ట్ర అధ్యక్షురాలు పాట రాజశ్రీ, పాట మహేష్ తో పాటు నిజామాబాద్ జిల్లాకు చెందిన సాంస్కృతిక సారథి కళాకారుడు రాంపూర్ సాయి తెలంగాణ సాంస్కృతి కోద్యమ కళాకారుడు పొగరి సంజీవ్ తెలంగాణ నలు దిక్కుల నుండి విచ్చేసిన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి,ఫిబ్రవరి12,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు ఆకస్మికంగా బుధవారం మృతి చెందడంతో వారి భౌతిక కాయానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అల్వాల్ లోని వారి నివాసానికి వెళ్లి పూలమాలవేసి నివాళు లర్పించారు.దహన సంస్కరణ నిమిత్తం 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,లక్ష్మీకాంతరెడ్డి జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు ఉన్నారు.






## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రొహిబిటెడ్ సమస్య కొరకు వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ 30 సంవత్సరాల క్రితం ఏర్పడింది. అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు. ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్ట్రేషన్, బిల్డింగ్ పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రొహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి వివరించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రొహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని అవసరమున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### - మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి,ఫిబ్రవరి 12,(ప్రజా కలం ప్రతినిధి)

ముఖ్యమంత్రి సహాయ నిధిని అవసరమున్న ప్రతి ఒక్కరూ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మిర్జాలు కూడా కు చెందిన కె లావణ్య కు మంజూరైన 39వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్,బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన మైనంపల్లి

మల్కాజిగిరి,ఫిబ్రవరి12 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ను ఎం అర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బుధవారం వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా



మైనంపల్లి హనుమంతరావు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలపడంతో పాటు శాలువతో సన్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి ఎస్ సి వర్గీకరణ పై జరుగుతున్న పలు అంశాలను చెప్పినట్లు ఈ కలయికలో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ కళామండలి జాతీయ అధ్యక్షులు ఎన్ వై అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

మల్కాజిగిరి,ఫిబ్రవరి12,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను బుధవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కించగా 6 లక్షల ఇరవై 22వేల7 వందల ఎనభై ఏడు రూపాయలు 76రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి



రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి,ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు,క్లర్క్ సంద్రా సుధాకర్,ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రామదాసు సంతోష్ ముదిరాజ్,మాజీ ధర్మ కర్తలు,గణేష్,రవీందర్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్,హేమంత్ కుమార్,శ్రీకాంత్,ఇంజపురం శోభన్ బాబు,భక్తులు,రత్న మాణిక్యం,సూర్యకుమారి, రాధ,సుబ్బారావు, బుచ్చిబాబు,పద్మజ, రామకృష్ణ,కె వి ఎస్ ప్రసాద్ , గిరిధర్ రావ్,ప్రతిభ,పద్మ , సువర్ణ రాణి,ఉషారాణి, ఉమారాణి,శ్రీవల్లి,శ్రీనివాస్ గుప్తా,శారద,బృందా రాణి, మీనాబాయి ,సత్యవాణి,కె దుర్గ,జ్యోతి,రేణుకా, వసంత,పద్మావతి, నాగలక్ష్మి,ధనలక్ష్మి మంజుల, తనూజ,కృష్ణ రెడ్డి, అనుసుర్య,గాంధీ,ప్రతిభ, తదితర భక్తులు పాల్గొన్నారు.

# గ్రేటర్ లో అభివృద్ధి కుంటుపడింది

### - ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు, కార్పోరేటర్లకు దిశానిర్దేశం

### -ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా కలం ప్రతినిధి)

గ్రేటర్‌లో బీఆర్ఎస్ గలం విప్పేందుకు ప్రనాళికను సిద్ధం చేసింది. గ్రేటర్ ఎన్నికలు ముందున్న నేపథ్యంలో ప్రజల్లో కి వెల్లాలని నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి మంచి పలుకుబడి ఉంది. అందులో భాగంగా చాలా నియోజిక వర్గాల్లో ప్రజలు బీఆర్ఎస్ నేతలను గెలిపించుకున్నారు. అంతేకాదు గ్రేటర్ మున్సిపాల్టీలో కూడా పెద్ద సంఖ్యలో కార్పోరేటర్లను కూడా గెలిపించుకున్నారు. కానీ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. దీనితో గ్రేటర్ లో కార్పోరేటర్లు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజాగా గ్రేటర్ లో బీఆర్ఎస్ కార్పోరేటర్లకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో వారు ఎలా వ్యవహరించాలో తెలియజేశారు. ప్రజా



సమస్యల పై ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నేతలను నిలదీయాలని సూచించారు.

**కార్పోరేటర్లకు దిశానిర్దేశం**

తెలంగాణ భవన్ లో గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన జీహెచ్ఎంసీ కార్పోరేటర్ లతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగర అభివృద్ధి కుంటుబడిందని ఆరోపించారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆయన విమర్శించారు.

ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ, ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ నెల 17 వ తేదీన మరోసారి నిర్వహించే సమావేశంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో పోటీ చేసే విషయంపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీమంత్రి హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు

మల్కాజిగిరి,ఫిబ్రవరి12,(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వుల ఆదేశాల మేరకు ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె మోహన్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వై



కుమార్,వెంకటేష్ యాదవ్,జి ఎన్ వి సతీష్ కుమార్,జి డి సంపత్, గుండా నిరంజన్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సానాది శంకర్,గుడిదేన పద్మావతీ,జెక్కనీ శ్రీధర్ (రాజు) నిజంపురం,మోర పాండు శ్రీకాంత్, వెలమాజాల రవీందర్ రెడ్డి,బొండ్లి కుమార్ సింగ్,వడ్ల ఏగొండ,పెండం అనిత,మన్య హేమంత్ కుమార్,వెంకట స్వామి,కొత్త సంజయ్ కుమార్,బండారు రత్నాకర్ రావు,పిట్ల గణేష్ లు కమిటీ సభ్యులు 14 మంది వీరి కాల పరిమితి ఒక సంవత్సర కాలం ఉంటుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.

## భరత్ నగర్ శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహా పడిపూజ

కూకట్ పల్లి, ఫిబ్రవరి 12, ప్రజా కలం ప్రతినిధి:

ఈశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికే రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మనిషికి విద్య కేవలం జ్ఞానాన్ని మాత్రమే అందిస్తుంది

### -జ్ఞానంతో పాటు సంస్కారం అవసరం

### -టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె.విరాహత్ అలీ




చౌటుప్పల్ ఫిబ్రవరి 12 (ప్రజా కలం ప్రతినిధి)

విద్య అనేది మనిషికి కేవలం జ్ఞానాన్ని మాత్రమే అందిస్తుందని, అయితే జ్ఞానంతో పాటు సంస్కారాన్ని అందిస్తేనె ఆ విద్యకు సార్థకత ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. మంగళవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని ఎస్.యం.ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన త్రివేణి హైస్కూల్ 17వ, వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువుల్లో డిగ్రీలు పొందడం ద్వారా సమాజంలో విద్యావంతులుగా మాత్రమే గుర్తింపు పొందగలుగుతారని , అదే సంస్కారంతో కూడిన విద్యను అభ్యసిస్తే సమాజంలో ఉత్తములుగా పేరు ప్రతిష్టలు గడించే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నేడు రాకెట్ వేగంతో సాంకేతిక రంగం దూసుకెళ్తుండడంతో సమాజం ఎంతో మురిసిపోతుందని, కానీ దాని నుండి సంభవిస్తున్న దుష్పరిణామాలను మాత్రం పసిగట్టక పోవడం విచారకరమన్నారు. సాంకేతిక రంగ అభివృద్ధిని స్వాగతిస్తూనే, అందులో దాగివున్న మంచి, చెడులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు సమయం విలువను మరచిపోకుండా పొదుపుగా దానిని వినియోగిస్తూ గమ్యానికి చేరుకోవాలన్నారు. చదువుతో డబ్బులు సంపాదించాలనో, ఇతరులను అనుకరించాలనో అనే ఆలోచనలతో కాకుండా, జీవితంలో విజయం సాధించాలనే ఆలోచనతో ముందుకెళ్తేనే లక్ష్యం నెరవేరుతుందని విరాహత్ అలీ సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హిస్టరీ ప్రొఫెసర్ శ్రీనివాస్, మండల విద్యాధికారి గురువా రావు, పాఠశాల చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో రోడ్లు ప్రజా సమస్యలే మా లక్ష్యం

### -మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

బాలాపూర్, ఫిబ్రవరి 12,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్పేట్ మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి సహకారంతో 26 డివిజన్ తిరుమల నగర్ లో బిటి రోడ్డు వేయడం జరిగిందని మహేశ్వరం నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేయడంలో మాటలు చెప్పడం కాదు పనులు చేసి చూపించడమే మా విధానం అని అన్నారు.

రాజకీయాలు చేయడం కాదు ప్రజా సమస్యలే మా సమస్యగా భావించుకుని పనులు చేయడమే మా కర్తవ్యం అని అన్నారు. మాజీ మేయర్ చిగిరింత నరసింహారెడ్డి సహకారంతో ప్రతి కాలనీలో రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా




ప్రయత్నం చేశామని అన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి కి రాఘవేంద్ర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా జరుగుతున్న కడ్తాల శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

### శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

కడ్తాల్, ఫిబ్రవరి 12,(ప్రజా కలం)

కడ్తాల్ పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పాలాది ఆంజనేయులు , మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజున దేవాలయంలో ప్రముఖ ఉపాసకులు జ్ఞాన ప్రసూనాంబ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్రనామం, అమ్మవారికి ఒడిబియ్యం కుంకుమార్చనతో సహస్ర పారాయణం మొదలగు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ



సందర్భంగా మాజీ సర్పంచ్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను శాలువాలతో సత్కరించి, ప్రత్యేక కుంకుమార్చన భరణిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,గ్రామ పెద్దలు గూడూరు సాయి రెడ్డి, గూద రాములు, బ్రహ్మాచారి, గూడూరు జంగారెడ్డి, బాచిరెడ్డి అశోక్ రెడ్డి, అమృతం పాండు ఆలయ అర్చకులు తిరునగిరి శ్రీధర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com